జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 31 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 84 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: చతుర్దశి - 12:00:58 వరకు నక్షత్రంవిశాఖ - 13:21:16 వరకు కరణంవణిజ - 12:00:58 వరకు, విష్టి - 25:08:22 వరకు పక్షంశుక్ల యోగంశివ - 29:23:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఎస్ఐఆర్‌పై విమర్శలు సరికాదు

- సర్ తో అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితా
- పూర్తి పారదర్శకతతో ఓటర్ల జాబితా సిద్ధం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,మే30(ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న వేళ భారత ప్రధాన

మిగతా1 2లో..

## ఎంపీ అభిషేక్ బెనర్జీపై దాడి

**కోడిగుడ్లు, చెప్పులు విసిరిన స్థానికులు**

**ఇదంతా బీజేపీ పన్నాగమన్న అభిషేక్**

కోల్‌కతా,మే30(ప్రజాజ్యోతి): మమతా బెనర్జీ మేనల్లుడు, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీపై దాడి జరిగింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో బాధితులను పరామర్శించేందుకు

మిగతా 2లో..



# ఇరాన్ వద్ద ఎప్పటికీ అణ్వాయుధాలు ఉండకూడదు

- హర్మూజ్‌ను పూర్తిగా తెరవాలి: ట్రంప్ డిమాండ్
- అమెరికా వైఖరిని తీవ్రంగా తిరస్కరించిన ఇరాన్
- ట్రంప్ అధ్వర్యంలో సిట్యుయేషన్ రూమ్ సమావేశం



హైదరాబాద్,మే30(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్వహించిన కీలక సిట్యుయేషన్ రూమ్ సమావేశం అనంతరం కూడా అమెరికా– ఇరాన్ మధ్య ఒప్పందంపై ఎలాంటి తుది నిర్ణయం వెలువడలేదు. ఇరాన్‌కు సంబంధించిన అంశాలపై ఫైనల్ డిటర్మినేషన్ తీసుకునేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ట్రంప్ ముందుగానే ప్రకటించడంతో అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది. అయితే దాదాపు రెండు గంటల పాటు సాగిన సమావేశం ముగిసిన తర్వాత కూడా వైట్ హౌస్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.సమావేశం అనంతరం వైట్ హౌస్ అధికారి విడుదల చేసిన ప్రకటనలో,

మిగతా 12లో..

## మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

**కాంగ్రెస్ పాలనలో రైతులు మోసపోయారు**

**బీజేపీ ప్రజల్లోకి వెళితే తప్ప ప్రభుత్వం మేల్కోలేదు**

**కేంద్రాన్ని విమర్శించడం తప్ప చేసిందేమీ లేదు**

**మీడియా సమావేశంలో మండిపడ్డ కిషన్ రెడ్డి**



హైదరాబాద్,మే30(ప్రజాజ్యోతి): మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా దళారులు, ప్రభుత్వం, రైస్ మిల్లర్ల చేతిలో రైతులు విలవిల్లాడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేతకాని తనం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మంత్రులు ఏసీ రూముల్లో గడిపారని..

మిగతా 2లో..

## రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్

- బలమైన ధూళితో కమ్ముకున్న చీకట్లు
- భాయందోళనలకు గురైన ప్రజలు



జయపుర,మే30(ప్రజాజ్యోతి): రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇసుక తుపాను తీవ్ర బీభత్సం సృష్టించింది. థార్ ఎడారి నుంచి వీచిన బలమైన గాలుల కారణంగా ఆకాశమంతా ఇసుక రేణువులు కమ్ముకొని, పగటిపూటే ఒక్కసారిగా చీకట్లు ముసురుకోవడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ముఖ్యంగా పశ్చిమ రాజస్థాన్‌లోని చురు, బీకనీర్, హనుమాన్‌గఢ్, గంగానగర్ జిల్లాలపై ఈ తుపాను ప్రభావం తీవ్రంగా చూపింది. చురూ పరిసర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో భీకరమైన ఈదురు గాలులు వీచాయి. భారీ

మిగతా 2లో..

## మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో

# పోటీచేయను

## ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పకుంటా

- లేపకుంటే బీఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పకుంటుందా
- రైతుల ముసుగులో లబ్ధికి కేసీఆర్ రాజకీయ ఎత్తుగడలు
- ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం
- కొనకపోతే బీజేపీ ఎంపీల ఇళ్లముందు ధాన్యం పోస్తాం
- హరీశ్‌రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు
- మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్
- మీడియా చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మే30(ప్రజాజ్యోతి): తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ది కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీ తనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు.

మిగతా 12లో..

## తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

**జూన్ 4న అఖిలపక్ష భేటీ జరపాలని నిర్ణయం**

**ఉన్నతాధికారులతో కేశవరావు కమిటీ తొలి భేటీ**

హైదరాబాద్,మే30(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది. కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి లు

మిగతా 2లో..

## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్

- కర్ణాటక సీఎల్పీ నేతగా డీకే ఏకగ్రీవ ఎన్నిక
- 3న సీఎంగా ప్రమాణ స్వీకారానికి పార్టీ నిర్ణయం
- సీఎల్పీ నేతగా ప్రతిపాదించిన సిద్ధరామయ్య



బెంగళూరు,మే30(ప్రజాజ్యోతి): కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన డీకే శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఆయన ప్రమాణ తేదీ అధికారికంగా ఖరారైంది. జూన్ 3న కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నికైన అనంతరం మీడియాతో ఆ వివరాలను కేసీ వేణుగోపాల్ పంచుకున్నారు. సీఎల్పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చెప్పారు. డీకే పేరును కాంగ్రెస్ అధిష్టానం సూచించగా, తొలుత సిద్ధరామయ్య, ఆ తర్వాత

మిగతా 12లో..

# పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్ రెడ్డి కానుక

తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం

ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక

పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారశాఖ మంత్రి పొంగులేటి

ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన

హైదరాబాద్,మే30(ప్రజాజ్యోతి): పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని

మిగతా 12లో..



## పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం

**సీబీఎస్ఈ మూల్యంకలనంలో లోపాలు దారుణం**

**అసమర్థ వ్యవస్థలపై దేశాన్ని నిర్మించలేమన్న కేటీఆర్**

**విద్యార్థులకు అండగా పోరాడుతామని ప్రకటన**

హైదరాబాద్,మే30(ప్రజాజ్యోతి): దేశంలో నీట్ పరీక్షల అక్రమాలపై రేగిన వివాదం ఇంకా చల్లబడకముందే, భారతీయ విద్యా వ్యవస్థ ప్రతిష్టను మరింత మసకబారుస్తూ సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల వివాదం తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవలే విడుదలైన సీబీఎస్ఈ ఫలితాలలో డిజిటల్ మూల్యాంకనం లోపాల కారణంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ మార్కుల తారుమారు వ్యవహారం దేశవ్యాప్తంగా దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనలో ముంచెత్తింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. న్యాయం కోసం ఉధృతంగా పోరాడుతున్న విద్యార్థులకు

మిగతా 2లో..

# సంపాదకీయం

## జనాభా కాదు..మౌళిక వసతులు ఆలోచించండి!

దేశంలో ప్రస్తుతం ఉన్న జనాభాకే సరైన మౌళిక సదుపయాలు లేవు. విద్య,వైద్యం అందించే స్థితిలో ప్రభుత్వాలు లేవు. అలాగే నిత్యావసరాలు అందడం లేదు. ఉండడానికి ఇల్లు లేదు. దేశంలో అత్యధిక జనాభాకు కనీస గూడు కూడా కరువే. ఘనత వహించిన పాలకుల తీరు కారణంగా ప్రజలు నానా అగచాట్లు పడుతున్నా పాలకులకు పట్టింపు లేదు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా, వాటిని సకాలంలో సేకరించే యంత్రాంగం లేదు. ఉన్న జనాభాను పనులకు ఉపయోగించుకునే తెలివి లేకుండా పోయింది. ఇదంతా కూడా కేవలం వ్యవస్థాగత లోపంతో పాటు, పాలకులకు చిత్తశుద్ది లేకపోవడం, పరిపాలనానుభం లేకపోవడం ప్రధాన కారణంగా చూడాలి. ఇలాంటి సమయంలో ఈ మధ్య ఎపి సిఎం చంద్రబాబు పిల్లలను కనండి.. డబ్బులు పడేస్తాను అంటూ ప్రచారంతో ఊదరగొడుతున్నారు. తను ఒక్క కొడుకునే కన్నాడు. తన కొడుకు లోకేశ్ కూడా ఒక్క పిల్లాడిని కని మిన్నకున్నారు. చంద్రబాబు పిలుపు ఇంటికి పనికిరాదా అన్నది చెప్పాలి. కనీస మౌళిక వసతులు కల్పించేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారా అన్నది చెప్పాలి. ఇవేవీ కల్పించ కుండా పిల్లలను కని పడేసతే వారికి తిండి,బట్ట, చదువుసంధ్యా, వైద్యం ఎవరు అందిస్తారో చెప్పాలి. ఇందుకు గ్యారెంటీ ఇవ్వగలరా అన్నది చెప్పాలి. ఇప్పుడున్న పిల్లలకు ఈ రకమైన వసతులు కల్పించడానికి ఏం చేస్తున్నారో చంద్రబాబుతో సహా పాలకులంతా ప్రకటించాలి. దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకుని వెళ్లే బదులు ఇలా తిరోగమనం వైపు తీసుకుని వెళ్లే యత్నంలో రాజకీయ కోణం తప్ప మరోటి లేదు. జనాభా నియంత్రణ లేకపోవడంతో దేశంపై ఎంతగా భారం పడుఉతందో చెప్పడం లేదు. ప్రజలు త్యాగాలు చేస్తుంటే... నాయకులు భోగాలు అనుభవిస్తున్నారు. కేవలం సీట్లు పెంచుకోవడం అన్న ధ్యాస తప్ప మరోటి లేదు. జనాభా పెరిగితే రేపటి అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లలో కోత ఉండదన్న దురుద్దేశం ఇందులో దాగి ఉందనడంలో సందేహం లేదు. దక్షిణాది రాష్ట్రాల జనాభా పెరుగుదల రేటు గణనీయంగా తగ్గిన కారణంగా నియోజక వర్గాల పునర్విభజన జరిగితే, నష్టపోతాం కనుక జనాభాను పెంచాల్సి ఉందని,అందుకు మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలని చంద్రబాబు నాయుడు సెలవిచ్చారు. ఎక్కడకు వెళ్లినా , కార్యక్రమం ఏదైనా జనాభా పెంచాల్సిన అవసరాన్ని నొక్కి చబుతున్నారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ మంది పిల్లలను కనే మహిళలకు, పిల్లలకు ప్రోత్సాహకాలను కూడా ప్రకటించారు. మూడవ సంతానానికి రూ.30 వేలు, నాల్గవ సంతానానికి రూ.40 వేలు నగదు సహాయం చేస్తామని, ఆర్థికాభివృద్ధి బాగుంటే మరింత ఎక్కువ ఇవ్వడానికి కూడా సిద్ధమని ప్రకటించారు. అసలు ఈ పిల్లలను కనడానికి కనీసం ఆస్పత్రి సౌకర్యాలు లేని ఎన్నో గ్రామాలు ఉన్నాయి. ముందుగా ఆయా గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా రావడం లేదు. ఎవరి ప్రయోజనాల కోసం మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలో చెప్పాలి. పిల్లను కనడం వల్ల వచ్చే సౌలభ్యం ఏమిటో చెప్పాలి. ఈ ప్రోత్సాహకాలు ప్రకటించడం ద్వారా గ్రామీణ మహిళల కుటుంబాల్లో డబ్బు కోసం ఒత్తిడి పెరుగుతోంది. ఈ విషయం చంద్రబాబు గ్రహించినట్లు లేదు.ప్రోత్సాహకాలు మాత్రమే మహిళలు ఆరోగ్యంగా, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి, పిల్లలు సురక్షితమైన వాతావరణంలో పెరగడానికి అవకాశాలు కల్పిస్తాయని భరోసా ఇవ్వగలరా అన్నది చెప్పాలి. కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రామికులను సరఫరా చేయడానికి, మహిళలను ఇంటికి పరిమితం చేయడానికి మాత్రమే ఇది ఉపయోగ పడుతుంది. దేశ జనాభా ఇప్పటికే విపరీతంగా పెరిగింది. బాల్యం అంతా వెట్టిలో సాగుతోంది. జనాభా పెరుగుదల దేశంలో అసమానతలను పెంచింది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అభద్రత, హింస, అత్యాచారాలు, అశాంతి పెరిగినట్లుగా అన్ని గణాంకాలు, నివేదికలు తెలియచేస్తున్నాయి. మహిళల విద్య, ఉపాధి, పౌష్టికతకు సంబంధించిన అంశాలలో వెనకబడుతున్నాం. ఇటువంటి దుర్భర పరిస్థితులలో ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని సూచించడం ద్వారా గ్రామీణ కుటుంబాల్లో భారం మోపడం తప్ప మరోటి కాదు. పిల్లను కనడానికి సరైన ఆస్పత్రులు లేవు. పెంచడానికి సరైన భద్రత లేదు. పెంచిన తరవాత చదివించేం దుకు సరైన పాఠశాలలు లేవు. వారిని సమర్థులైన పౌరులుగా తీర్చిదిద్దడానికి అనువైన వాతావరణం లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే మహిళలు పిల్లల్ని కనే క్రమంలో శారీరక, మానసిక మార్పులు, ఒత్తిళ్లకు లోనుకావాల్సి ఉంటుంది. వాటిని అధిగమించడానికి అవసరమైన వైద్యం ఎక్కువ శాతం మహిళలకు అందుబాటులో లేదు. మరీ ముఖ్యంగా గ్రామీణ, గిరిజన మహిళలకు ఇలాంటి సమస్య ఎక్కువ. డోలీ లేకుండా గర్భిణిని తరలించే సౌకర్యం కల్పించని పాలకులు ఇఇ గుర్తుకు రావడం లేదు. సమాజంలో మార్పులు వస్తున్నా, ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగినా ఇంకా మహిళలలు అణచివేతకు గురవుతున్నారు. 21 ఏళ్లు నిండినప్పటి నుంచి మహిళల మీదపెళ్లి ఒత్తడి పెరుగుతంది. పెళ్లి అయితే పిల్లలను కనమని ఒత్తిడి కుటుంబ సభ్యుల నుంచి ఉంటుంది. ఇక ప్రోత్సాహకాలు ఇస్తున్నారంటే ఆ ఒత్తిడి మరింత తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికే చాలా మంది మహిళలు కెరీర్, కుటుంబం రెండింటిని బ్యాలెన్స్ చేసుకోవడంలో అనేక ఒత్తిళ్లకు గురవుతున్నారు. వెనకటికి లాగా ఉమ్మడి కుటుంబాలు లేవు. నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు అందరికీ అందుబాటులో ప్రభుత్వ అజమాయిషీలో తీసుకుని రావడంపై ముందుగా పాలకలు దృష్టి సారించాలి. ఇస్తామన్న ప్రోత్సాహక డబ్బు ఇందుకోసం వెచ్చించాలి. అందరూ ఉపాధిని హక్కుగా పొందగలిగేలా పరిస్తితిని సృష్టించాలి. స్కూళ్లతో పాటు ఆటస్థలాలు, పార్కులు, సాంస్కృతిక వికాసం కోసం లైబ్రరీలు, పాటలు, డాన్సులు నేర్పే సంస్థలను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. అప్పుడు జనాభా నియంత్రణను ఎవ్వరు కూడా పాటించరు.

## తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

మొదటిపేజీ తరువాయి..

సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన జివో .679 జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ చైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది.

## ఎస్ఐఆర్‌పై విమర్శలు సరికాదు

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాల్లో ఒకటని అభిప్రాయపడ్డారు. రేయింబవళ్లు ప్రతికూల ఒత్తిళ్లు ఎదురవుతున్నప్పటికీ పూర్తి పారదర్శకతతో ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తున్నందుకు ఎన్నికల అధికారులను ప్రశంసించారు. దిల్లీలో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్న జ్ఞానేశ్ కుమార్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. “15 లక్షలకు పైగా బూత్ స్థాయి ఏజెంట్లు, అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల జిల్లా, రాష్ట్ర అధ్యక్షుల పర్యవేక్షణలో 11 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు, అసిస్టెంట్ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు ఈ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను రూపొందిస్తున్నారు. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్నవారందరూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు. వారందరూ ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాల్లో ఒక దానిని తయారుచేయడానికి ఎన్నికల సంఘానికి డిప్యూటేషన్‌పై ఉన్నారు. సీఈసీతో కలిసి పనిచేస్తున్న దేశంలోని ప్రముఖ న్యాయవాదులందరికీ, అలాగే 11 లక్షల బూత్ స్థాయి అధికారులు, 15 లక్షల బూత్ స్థాయి ఏజెంట్లకు వందనాలు” అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియ కింద 18 ఏళ్లు పైబడిన అర్హులైన పౌరులందరినీ ఓటర్ల జాబితాలో చేర్చనున్నట్లు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రకటించారు. అదే సమయంలో మరణించిన వ్యక్తులు, వేరే ప్రాంతాలకు తరలివెళ్లిన వారిని, విదేశీ ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగిస్తున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ దేశంలోని అత్యున్నత న్యాయస్థానం పరిశీలనను తట్టుకోవడమే కాకుండా తన రాజ్యాంగ, చట్టపరమైన విధిని నెరవేర్చడంలో కూడా అపారమైన విజయాన్ని సాధించిందని గుర్తు చేసుకున్నారు.కాగా, ఎస్ఐఆర్ ప్రక్రియపై జరిగిన న్యాయపోరాటంలో ఈసీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట దక్కింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ కసరత్తు రాజ్యాంగబద్ధమేనని, ఆ అధికారం ఈసీకి ఉందని సుప్రీంకోర్టు బుధవారం స్పష్టం చేసింది. చట్టాలను ఈసీ అతిక్రమించిందన్న వాదనలకు తిరస్కరించింది. రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ నిర్వహణ ఆవశ్యకతపై ఈసీ తెలిపిన కారణాలను సమర్థిస్తూ తీర్పునిచ్చింది.నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలన్న రాజ్యాంగ ఆదేశాలను ఎస్ఐఆర్ ముందుకు తీసుకెళ్తుందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ ధర్మాసనం పేర్కొంది. ఓటరు జాబితాలో పేరును తొలగించినంత మాత్రాన దేశ పౌరసత్వాన్ని కోల్పోయినట్లు కాదని వెల్లడించింది. ఓటర్ల జాబితా పౌరసత్వాన్ని నిర్ధారించే చట్టబద్ధమైన పత్రమేమీ కాదని అభిప్రాయపడింది. సాధారణ ఓటర్ల జాబితా సవరణ కంటే ఎస్ఐఆర్ భిన్నంగా ఉన్నంత మాత్రాన దీనిని కొట్టివేయలేమని తెలిపింది. ఎస్ఐఆర్ విషయంలో ఈసీ తన పరిధి దాటి వ్యవహరించలేదని స్పష్టం చేసింది.కాగా, గతేడాది జూన్‌లో ఈసీ బిహార్‌లో తొలుత ఎస్ఐఆర్ ప్రక్రియను చేపట్టింది. ఆ రాష్ట్రంలో ఏకంగా 65 లక్షల మంది పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 నిబంధనల ప్రకారం ఇంత పెద్ద ఎత్తున ఎస్ఐఆర్ నిర్వహించే అధికారం ఎన్నికల కమిషన్‌కు లేదని పిటిషన్లు వేశారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తాజాగా ఎస్ఐఆర్ నిర్వహించేందుకు ఈసీకి పూర్తి అధికారం ఉందని తీర్పునిచ్చింది.

## రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్

మొదటిపేజీ తరువాయి..

ఎత్తున లేచిన ఇసుక మేఘాలు యావత్ ప్రాంతాన్నీ చుట్టేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తీవ్రమైన ఇసుక తుపాను ముగిసిన వెంటనే వాతావరణం చల్లబడింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ,



అంతకుముందు సంభవించిన ఇసుక తుపాను సృష్టించిన బీభత్సం వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అంతకుముందు శుక్రవారం కూడా రాజధాని జైపూర్‌లో ఇలాంటి భీకర వాతావరణమే కనిపించింది. నిన్న ధోల్‌పుర్ జిల్లాలో అత్యధికంగా 5.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో మారుతున్న ఈ వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. జైపూర్‌లోని వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లో ఈ తరహా ఇసుక తుఫానులు, ఈదురు గాలులతో కూడిన వాతావరణం మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇసుక తుఫాన్ కారణంగా రోడ్లు, వీధులు, హైవేలపై మొత్తం చీకటి కమ్మేసింది. బికనీర్ నగరం మొత్తం ఇసుక పొగతో నిండిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. స్థానికులు ఇళ్లు నుంచి బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. ఇసుక దుమ్ముతో కూడిన గాలులు తీవ్రమవడంతో ఆ ప్రాంతంలో స్థానికులు భయంతో వణికిపోయారు. ఇసుక తుఫాన్ , తీవ్రమైన గాలులతో నగరంలో సాధారణ జన జీవనం ఒక్కసారిగా స్థంభించిపోయింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కు నిలిచిపోయింది. షాపులు మూసివేశారు దుకాణదారులు. కొన్నిచోట్ల చెట్లు విరిగిపడ్డాయి.

## ఎంపీ అభిషేక్ బెనర్జీపై దాడి

మొదటిపేజీ తరువాయి..

సోనార్‌పుర్ వెళ్లిన ఆయనపై స్థానికులు రాళ్లు, కోడిగుడ్లు చెప్పులు విసిరారు. కొందరు ఆయనపై చేయి చేసుకున్నారు. అభిషేక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గో బ్యాక్ అంటూ దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. దాడి జరుగుతున్న సమయంలో అభిషేక్ బెనర్జీ హెల్మెట్ ధరించగా.. భద్రతా సిబ్బంది ఆయనకు రక్షణగా నిలిచారు. అనంతరం చిరిగిన చొక్కాతో ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోయారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనకు భాజపానే కారణమని ఆరోపించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి చేశారని.. తనను చంపేందుకు ప్రయత్నించారని అన్నారు. దాడి సమయంలో పోలీసులు ఎక్కడా కనిపించలేదన్నారు. ఈ ఘటనపై న్యాయపోరాటం చేస్తానని తృణమూల్ నేత పేర్కొన్నారు. అభిషేక్ బెనర్జీపై దాడి జరగడంపై ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'పాలకులు హంతకులుగా మారుతున్నారు. బీజేపీకి ఇది సిగ్గుచేటు' అంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మండిపడ్డారు. 'అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో బాధితుడైన సంజు కర్మాకర్ కుటుంబాన్ని పరామర్శిస్తానని ఇచ్చిన మాటకు అభిషేక్ బెనర్జీ కట్టుబట్టారు. సోనార్‌పూర్ వెళ్లారు. బీజేపీ దన్నుతో కొందరు దుండగులు మా జాతీయ ప్రధాన కార్యదర్శిపై అమానుషంగా దాడి చేశారు. అయినప్పటికీ ఆయన బీజేపీ గూండాల దాడిలో నష్టపోయిన కుటుంబానికి అండగా నిలిచారు. కనికరంతో కూడిన రాజకీయాలకూ, విద్వేషంతో కూడిన రాజకీయాలకు ఉన్న తేడా ఇదే. సువేందు హయాంలో చోటుచేసుకుంటున్న



బెదిరింపులు, హింస, ప్రతీకార రాజకీయాలు మరోసారి ఇవాళ బహిర్గతమయ్యాయి' అని ఆ ట్వీట్‌లో మమత పేర్కొన్నారు. అభిషేక్ బెనర్జీపై శనివారం జరిగిన దాడిని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఖండించారు. ం ా జ క ీ య ా ం భేదాభిప్రాయాలున్నంత మాత్రాన హింసకు దిగడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన హింసాత్మక ఘటనల బాధితులను పరామర్శించేందుకు టీఎంసీ ఎంపీ శనివారం సోనార్‌పూర్ వెళ్లిన సందర్భంగా కొందరు కోడి గుడ్లు, రాళ్లతో దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిని తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎక్స్ వేదికగా ఖండించారు. ఆయనకు తగినంత పోలీసు భద్రత లేకపోవడాన్ని బట్టి బీజేపీ రాజకీయాలు, ప్రతీకారాలను అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రతిపక్ష నేతల భద్రత కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరోవైపు, సమాజ్ వాదీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ కూడా అభిషేక్ బెనర్జీపై దాడిని ఖండించారు. తాము ఎంతటి ద్వేషపూరిత రాజకీయాలకైనా దిగగలమని బీజేపీ ఈ దాడితో రుజువు చేసిందని వ్యాఖ్యానించారు. సున్నిత ప్రాంతాల్లో కూడా పోలీసు భద్రత లేకపోవడం కుట్ర కోణాన్ని సూచిస్తోందని ఎక్స్ వేదికగా కామెంట్ చేశారు. బీజేపీ కార్యకర్తలే అభిషేక్ బెనర్జీపై దాడికి దిగారని టీఎంసీ ఆరోపించింది.

## తెలంగాణ ప్రభుత్వం
## ఫారం-VI

జిల్లా కలెక్టర్, వరంగల్

**ప్రాథమిక ప్రకటన**

(భూసేకరణ సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-30/2013లోని సెక్షన్ 11(1)లోని సబ్ రూల్-1 రూల్ 19 రీడ్ విత్ తెలంగాణ సవరణ చట్టం, 2016 (నెం.21/2017))

వరంగల్ జిల్లా రాజ పత్రము నెం. 36/వరంగల్/2026 — తేది: 25.05.2026
శ్రీయుత జిల్లా కలెక్టర్, వరంగల్ వారి ఉత్తర్వు నెం.జి./1185/2026 — తేది: 25.05.2026
ఆర్.సి.నెం. బి/954/2026 — తేది: .05.2026

జిల్లా కలెక్టర్, వరంగల్ వారి ఆదేశానుసారం, వరంగల్ జిల్లాలోని దివిటిపల్లి గ్రామము, వర్ధన్నపేట మండలంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ.3-39 గుంటలు ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా 3L-1L-7L డిస్ట్రిబ్యూటరీ నష్మల్ కెనాల్స్ పరకు నిర్మాణం కొరకు, ఈ దిగువ చూపిన భూములు అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ -1 రూల్ 19 రీడ్ విత్ తెలంగాణ సవరణ చట్టం, 2016 (నెం.21/2017) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 63 ఇరిగేషన్ & కాడ్ తేది: 29-07-2017 ద్వారా ఈ యొక్క (JCRDLIS)ప్రాజెక్ట్ ప్రజా ప్రయోజనార్థం భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-30/2013 రీడ్ విత్ తెలంగాణ సవరణ చట్టం, 2016 (నెం.21/2017)లోని సెక్షన్ 10ఎ లోని నిబంధనలు అనుసరించి చాప్టర్-2లోని సామజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్-3లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు మినహాయించబడినది.

కావున, ఈ ప్రాజెక్ట్ వరంగల్ జిల్లాలోని దివిటిపల్లి గ్రామము, వర్ధన్నపేట మండలంలో ఉన్న విస్తీర్ణం ఎ.3-39 గుంటలు గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణలో ఉన్నదని ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

**షెడ్యూల్**

గ్రామం : దివిటిపల్లి — మండలం : వర్ధన్నపేట్ — జిల్లా : వరంగల్

| క్రమ సం. | సర్వే నెం./ ఇంటి నెం. | యాజమాన్యపు హక్కు | భూమి రకం | భూసేకరణ చేయు విస్తీర్ణం (ఎ.గుం.) | భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు | చెట్లు/ కట్టడములు |
|---|---|---|---|---|---|---|
| 3L-1L-7L డిస్ట్రిబ్యూటరీ నష్మల్ కెనాల్ కి.మీ. 0.915 నుండి 1.830 వరకు | | | | | | |
| 1 | 125 | పట్టా | మెట్ట | 1-03 | పట్టేదారులు (భూభారతి ప్రకారం)<br>ఎడుదోడ్ల వెంకట్రాం నర్సింహారెడ్డి తండ్రి చంద్రసేనా రెడ్డి<br>ఏడుదోడ్ల జగన్మోహన్ రెడ్డి తండ్రి చంద్రసేనారెడ్డి<br>ఏడుదోడ్ల ఉత్తమ్ రెడ్డి తండ్రి చంద్రసేనా రెడ్డి<br>చల్లకృష్ణారెడ్డి తండ్రి దామోదర్‌రెడ్డి<br>కంకణాల దేవేందర్ రెడ్డి తండ్రి కొండారెడ్డి<br>పుంద్రురాకేష్ తండ్రి పుంద్రుశ్రీనివాస్<br>పుందు క్రిష్ణ తండ్రి లింగారెడ్డి<br>చల్లా విజేందర్ తండ్రి మాధవరెడ్డి మాదయ్య<br>చల్లా ఇంద్రారెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>చల్లా విష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి దయాకర్‌రెడ్డి | |
| 2 | 139 | పట్టా | మెట్ట | 0-32 | పట్టేదారులు (భూభారతి ప్రకారం)<br>చల్ల పాపిరెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి<br>చల్లా రాజిరెడ్డి తండ్రి దామోదర్‌రెడ్డి<br>చల్లా రవీందర్‌రెడ్డి తండ్రి దామోదర్‌రెడ్డి<br>చల్ల సతీష్‌రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి<br>చల్ల రాజేందర్‌రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి<br>చల్లా వీరారెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>చల్లా విజేందర్ తండ్రి మాధవ రెడ్డి మాదయ్య<br>చల్లా ఇంద్రారెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>చల్లా చంద్రసేనారెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>చల్లా విష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి దయాకర్‌రెడ్డి<br>చల్లా హర్ష వర్ధన్ రెడ్డి తండ్రి దయాకర్ రెడ్డి నివాసగృహాలు | |
| 3 | 138 | పట్టా | మెట్ట | 0-04 | పట్టేదారులు (భూభారతి ప్రకారం)<br>చల్ల నారాయణ రెడ్డి తండ్రి వీరారెడ్డి<br>కంకణాల ఉప్పల్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి<br>కంకణాల యాదవరెడ్డి తండ్రి మల్లారెడ్డి<br>చల్లా రాజిరెడ్డి తండ్రి దామోదర్ రెడ్డి<br>చల్లా రవీందర్‌రెడ్డి తండ్రి దామోదర్‌రెడ్డి<br>కంకణాల రాంరెడ్డి తండ్రి కొండారెడ్డి<br>కంకణాల దేవేందర్‌రెడ్డి తండ్రి కొండారెడ్డి<br>చల్ల రాంరెడ్డి తండ్రి నర్సిహ్మారెడ్డి<br>చల్లా చంద్రశేఖర్ తండ్రి పాపిరెడ్డి<br>చల్లా మహేందర్ తండ్రి పాపిరెడ్డి<br>చల్ల సతీష్‌రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి<br>చల్ల రాజేందర్‌రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి<br>కదారి రజిత భర్త ఋష్విరెడ్డి<br>కదారి రమణరెడ్డి తండ్రి రాంరెడ్డి<br>సోమలక్ష్మి చల్ల భర్త మాధవరెడ్డి<br>చల్లా వీరారెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>చల్లా విజేందర్ తండ్రి మాధవ రెడ్డి మాదయ్య<br>చల్లాఇంద్రారెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>చల్లాచంద్రసేనారెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>చల్లావిష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి దయాకర్‌రెడ్డి<br>చల్లాహర్షవర్ధన్‌రెడ్డి తండ్రి దయాకర్‌రెడ్డి<br>కదారి శివా రెడ్డి తండ్రి రమణారెడ్డి నివాసగృహాలు | |
| 4 | 98 | పట్టా | మెట్ట | 1-03 | పట్టేదారులు (భూభారతి ప్రకారం)<br>చల్లా రాంరెడ్డి తండ్రి సొంరెడ్డి<br>చల్లా రాజిరెడ్డి తండ్రి దామోదర్‌రెడ్డి<br>చల్లా రవీందర్‌రెడ్డి తండ్రి దామోదర్‌రెడ్డి<br>ఏడుదోడ్ల రవిశేఖర్ రెడ్డి తండ్రి వెంకట్రాం నర్సింహారెడ్డి<br>చల్లా లక్ష్మీ భర్త రాంరెడ్డి<br>చల్లా ఇందిర భర్త రాంరెడ్డి<br>చల్లా వీరారెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>చల్లా విజేందర్ తండ్రి మాధవ రెడ్డి మాదయ్య<br>చల్లా ఇంద్రారెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>చల్లా చంద్రసేనారెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>చల్లా విష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి దయాకర్‌రెడ్డి<br>వంగల సింధుజ భర్త గోవర్ధన్ | |
| 5 | 148 | పట్టా | మెట్ట | 0-26 | పట్టేదారులు (భూభారతి ప్రకారం)<br>రెక్కల శ్రీనివాస్ తండ్రి కిషన్‌రెడ్డి<br>సుద్దపెల్లి అర్జున్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి | |
| 6 | 162 | పట్టా | మెట్ట | 0-11 | పట్టేదారులు (భూభారతి ప్రకారం)<br>సుద్దపల్లి వెంకట్‌రెడ్డి తండ్రి యాదవరెడ్డి<br>సుద్దపెల్లి మధుసూదన్‌రెడ్డి తండ్రి యాదవరెడ్డి<br>సుద్దపెల్లి సంతోష్ కుమార్ తండ్రి మధుసూదన్ రెడ్డి<br>రెక్కల శ్రీనివాస్ తండ్రి కిషన్‌రెడ్డి | |
| | మొత్తం | | | 3-39 | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం,2013 (నెం.30/2013) నియమములోని సెక్షన్ 11(1) ప్రకారం రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017) సంబంధిత భూయజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారిచేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, వరంగల్ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, వరంగల్ గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. జిల్లా కలెక్టర్, వరంగల్ గారు భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజనల్ అధికారి, వరంగల్ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేయుటకొరకు అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణ ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, వరంగల్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఈ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూయజమానులకు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, వరంగల్ లేదా భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజనల్ అధికారి, వరంగల్ గారికి లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.

ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినములలోపల ఏమైనా అభ్యంతరములు వున్న యెడల, ముందు వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.

సం/- భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, వరంగల్ — సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వరంగల్ — సం/- జిల్లా కలెక్టర్, వరంగల్

DIPR RO.NO:261/LA/PP/Advt/Pub/2026-27

## మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

మొదటిపేజీ తరువాయి..

తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతుల దగ్గరికి వెళ్ళే వరకు మేలుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానం గతంలో ఎలా ఉండేదో ఇప్పుడు అలానే ఉందని విమర్శించారు. రైతుల దగ్గర నుంచి కేంద్రం నేరుగా కొనదు.. మీ దద్దమ్మ తనం కేంద్రం మీద మోపుతున్నారని మండిపడ్డారు. దొడ్డు బియ్యం పండించే రైతుల పరిస్థితి ఏందని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రైతులతో ఆడుకుంటున్నాయని.. ఈ ప్రభుత్వానికి కాంట్రాక్టులు, కమీషన్లు, భూ దందాల మీద ఉన్న దృష్టి రైతుల మీద లేదని విమర్శించారు. ఆ మంత్రి ఎంత ఈ మంత్రి ఎంత కమీషన్ తీసుకున్నారు.. నేనెంత తీసుకోవాలని చర్చిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశ వ్యాప్తంగా విపరీతంగా ధాన్యం ఉత్పత్తి జరిగిందని.. ఎక్కడ గోదాంలు ఖాళీగా లేవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 'విదేశాలకు సప్లై చేయాలి అంటే ఫెస్టిసైడ్ వాడ కూడదు. క్షేత్ర స్థాయిలో ఆర్గానిక్ ఫార్మింగ్‌పై అవగాహన కల్పిస్తుందా? రైతుల ఉసురు తీసుకుంటుంది ఈ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమస్య ఎందుకు లేదు. 6 నెలల ముందు గన్ని బస్తాలు తెచ్చుకుంటే ఏమయ్యింది. ఇక్కడ పండే సన్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు సప్లై చేస్తున్నారు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. తక్కువ ధరకు ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చి ఇక్కడ నాశి రకం సన్న బియ్యాన్ని పేద ప్రజలకి అందిస్తున్నారు. పేదలను, రైతులను మోసం చేస్తున్నారు. అందరికీ కేంద్రాన్ని విమర్శించడం అలవాటు అయింది.

## పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..



తన పూర్తి మద్దతును ప్రకటిస్తూ.. దేశ భవిష్యత్తును ఇలాంటి కుళ్ళిన, అసమర్థ వ్యవస్థల మీద ఎంతమాత్రం నిర్మించలేమని హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంలో గతంలో తెలంగాణను కుదిపేసిన ఒక చేదు జ్ఞాపకం మళ్లీ తెరపైకి వచ్చిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 2019లో తెలంగాణలో ఇంటర్మీడియట్ ఫలితాలను అస్తవ్యస్తం చేసి, పలువురు విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన 'గ్లోబరేనా' సంస్థే ఇప్పుడు కేవలం తన పేరును మార్చుకుని, సీబీఎస్ఈ నుంచి అంతకంటే పెద్ద కాంట్రాక్ట్‌ను దక్కించుకోవడం అత్యంత దురదృష్టకరమని మండిపడ్డారు. కేంద్ర బోర్డు నిర్లక్ష్యం వల్లే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఇంత పెద్ద గందరగోళం నెలకొందని విమర్శించారు. నాడు గ్లోబరేనా వ్యవహారంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిం చిందని కేటీఆర్ గుర్తుచేశారు. లోపాలను వెలికితీసేందుకు తక్షణమే ముగ్గురు నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తప్పు చేసిన సంబంధిత అధికారులను పదవుల నుంచి తక్షణమే తొలగించామని కేటీఆర్ వివరించారు. అంతేకాకుండా, బాధ్యురాలైన సదరు సంస్థపై కోర్టులో చట్టపరమైన క్రిమినల్ చర్యలు కూడా తీసుకున్నామని ప్రస్తావించారు. ఇంతటి చెడ్డ పేరు ఉన్న ఒక అసమర్థ సంస్థను సీబీఎస్ఈ బోర్డు ఎలా నమ్మిందని కేటీఆర్ ప్రశ్నించారు. కేవలం ఆ సంస్థకు లబ్ది చేకూర్చేందుకే బోర్డు తన నిబంధనలను పదే పదే మార్చిందని ఆయన ఆరోపించారు. ఒక చిన్న పేరు మార్పు ప్రక్రియతో పాత తప్పులను దాచిపెట్టి, లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో, భవిష్యత్తుతో ఆడుకోవడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. నిరుద్యోగం, పరీక్షల లీకేజీలు, తప్పుడు మూల్యాంకనాలతో దేశంలోని విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తున్నారని, లక్షలాది మంది మానసిక క్షోభకు కారణమైన ఈ మార్కుల వివాదానికి కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి కచ్చితంగా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. బాధితులైన విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుందని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**PUBLIC NOTICE**

This to inform to the general public at large that Sri Bakki Govardhan Yadav S/o Baki Narayana R/o Dhanora, Mdl Bheempur, Dist. Adilabad, is intending to avail loan from State Bank of India by mortgaging Agriculture land in Sy No. 16 measuring 2 Acers 8 Guntas and In Sy No. 17 measuring 2 Acres 12 Guntas Situated at Gunjala(V) Mdl Bheempur, Dist. Adilabad to the Bank.

That, the Original Dharni document bearing No. 406/2022 was lost.

If any one has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 7 days of the publication of this Notice, with all documents of claim and title.

If Any one find the above document, please do hand over it to my client or the address given below.

If no objection is received within 7 days, then the bank will proceed to complete the other formalities for the mortgage and if any claim and objection arise, it shall be deemed to have been waived

Dt:30-05-2026

**BIPIN KUMAR PATEL**
Advocate
ADARSH Building,
N.H.No.44, Adilabad.
Cell: 9440005500

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 30, (ప్రజాజ్యోతి) :** కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ దేవాలయానికి భోజనం ప్లేట్ల అందజేత



**తాండూర్, మే 30, (ప్రజాజ్యోతి) :** తాండూర్ మండలం తంగళ్ళపల్లి శ్రీ ప్రసన్నాంజనేయ దేవాలయం లో ప్రతి నెల పౌర్ణమి రో ప్రసన్నజున నిర్వహించే అన్న వితరణ కార్యక్రమానికి గాను 100 స్టీల్ ప్లేట్లను కీ. శే.బీరెల్లి రాజయ్య. రిటైర్డ్ టీచర్, ఆసిఫాబాద్ గారి జ్ఞాపకార్థం వారి కుమారులు బీరెల్లి శ్రీనివాస్, నరేందర్ లు శనివారం రోజున ఆలయ కమిటీ నిర్వహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ఒడ్నాల ఆనంద్, కామని శ్రీనివాస్, బియ్యాల నిఖిల్, వారి కుటుంబ సభ్యులు, గందేశ్రీ సత్యనారాయణ, కొంకుముట్టి సత్యనారాయణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలి

– మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు




**మంచిర్యాల, 30, మే (ప్రజాజ్యోతి) :** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల స్నేహ సంఘాల (స్నేహ) సభ్యుల ద్వారా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విద్యార్థినీల మోక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్రజాస్వామ్య విలువలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని, దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. మోక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, వక్తృత్వ నైపుణ్యాలు, ప్రజా సమస్యలపై అవగాహన పెంపొందించడంలో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీల ప్రతిభను అభినందించిన ఎమ్మెల్యే, కలెక్టర్‌తో కలిసి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, వివిధ శాఖల అధికారులు, స్నేహ సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి పాపకు అండగా నిలిచిన గల్ఫ్ స్వచ్ఛంద సేవ సంస్థ



**జన్నారం, మే 30 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన నెమలికొండ ప్రమీల ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. మృతి చెందిన ప్రమీలకు ఒక పాప ఉంది. తల్లిని కోల్పోయిన చిన్నారికి అండగా నిలిచేందుకు ధర్మారం గల్ఫ్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో గల్ఫ్ కార్మికులు, గ్రామస్తులు, ఇతరులు అంతా కలిసి రూపాయలు 29000 జమ చేసి,అట్టి డబ్బులని ఆ చిన్నారికి భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఆమె పేరు మీద ఆ డబ్బులను డిపాజిట్ చేసి,ఆ డిపాజిట్ చేసిన పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు మగ్గిడి తిరుపతి, కట్కూరి లచ్చన్న, లింగేశ్వర్,శేఖర్, తిరుపతి, శ్రీనివాస్, రాములు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం అన్‌లోడింగ్‌ను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి





– జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
– సాత్ గావ్, నగర్ గ్రామాల్లోని రైస్ మిల్లుల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు
– ఆధునిక యంత్రాల వినియోగంపై యాజమాన్యాలకు సూచనలు
– అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 30, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఎక్కడా జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. శనివారం లోకేశ్వరం మండలంలోని సాత్ గావ్, నగర్ గ్రామాల్లో ఉన్న రైస్ మిల్లులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను సమీక్షించారు. సాత్ గావ్ గ్రామంలోని శ్రీదుర్గా రైస్ మిల్లును సందర్శించిన కలెక్టర్, అక్కడ యంత్రాల సహాయంతో జరుగుతున్న ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక యంత్రాల వినియోగం ద్వారా తక్కువ సమయంలో, తక్కువ మంది హమాలీలతో అధిక పరిమాణంలో ధాన్యం సంచులను అన్‌లోడ్ చేయవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని ఇతర రైస్ మిల్లుల యాజమాన్యాలు కూడా ఇటువంటి అధునాతన యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తనిఖీల సందర్భంగా మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్య, మిల్లుల నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు అన్‌లోడ్ చేసిన ధాన్యం పరిమాణం, ప్రస్తుతం పనిచేస్తున్న హమాలీల సంఖ్య తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. లారీల ద్వారా వచ్చే ధాన్యాన్ని వెంటవెంటనే అన్‌లోడ్ చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నగర్ గ్రామంలోని రైస్ మిల్లును సందర్శించిన కలెక్టర్, ధాన్యం నిల్వకు అవసరమైన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. తగిన సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచి అన్‌లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, లోకేశ్వరం తహసిల్దార్ సూర్యారావు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు విశిష్ట సేవలకు ఘన సత్కారం

– పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులకు వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 30, (ప్రజాజ్యోతి) :** నేడు పదవి విరమణ పొందనున్న జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి శనివారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ వారిని ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుత 1983 లో గంగాధర్ కానిస్టేబుల్ గా నియామకమై, తర్వాత కాలంలో ఎస్సైగా పదోన్నతి పొంది, ప్రస్తుతం నిర్మల్ టౌన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్నారు. దాదాపుగా 43 సంవత్సరాలు,1989 బ్యాచ్ కి చెందిన ఎస్.సుదర్శన్ (ఏ.ఎస్.ఐ) భైంసా టౌన్,37 సంవత్సరాలు, 1989 బ్యాచ్‌కి చెందిన ఎమ్.గణేష్ (ఏ.ఎస్.ఐ),నిర్మల్ టౌన్,37 సంవత్సరాలు, 1990 బ్యాచ్‌కి చెందిన కె.వి.రాజా రెడ్డి,(హెడ్ కానిస్టేబుల్), లోకేశ్వరం పోలీస్ స్టేషన్,36 సంవత్సరాలు,1990 బ్యాచ్ కి చెందిన బి.మల్లేశ్వర్(హెడ్ కానిస్టేబుల్), మామడ పోలీసు స్టేషన్,36 సంవత్సరాలు పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించి నేడు పదవి విరమణ చేయడం తీరని లోటు అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి వారికి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని, రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా, ఆరోగ్యంగా గడపాలని కోరుకుంటున్నాను అని అన్నారు. జిల్లా పోలీస్ శాఖ తరపున వారికి, వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏవో యూనస్ అలీ, ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్, ఇతర పోలీసు సిబ్బంది,రిటైర్డ్ అవుతున్న కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 30, (ప్రజాజ్యోతి) :** జూన్ 2న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా, విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగే వేడుకలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వేదికను పూలతో ఆకర్షణీయంగా అలంకరించాలని, వేడుకల ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులను ఆహ్వానించాలని తెలిపారు. వేడుకలకు హాజరయ్యే అతిథుల కోసం తగిన సీటింగ్, తాగునీటి సౌకర్యం, సౌండ్ సిస్టమ్, షామియానా తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా స్టాళ్లను ఏర్పాటు చేయాలని, పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున ఉదయం నిర్ణీత సమయానికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హౌసింగ్ పీడీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజేందర్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి - జిల్లా కలెక్టర్ కె.హరిత





**కొమరం భీం జిల్లా ప్రతినిధి (వాంకిడి) మే 30 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు జిల్లాలోని కెరమెరి మండలం కొరారి కొత్తగూడ గ్రామానికి జూన్ 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, గృహ నిర్మాణ శాఖ పి.డి. ప్రకాష్ రావు లతో కలిసి ఏర్పాట్లతో పాటు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహప్రవేశాలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను చక్కగా అలంకరించాలని గ్రామస్తులతో సహ పంక్తి భోజనంతో పాటు లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం ఉన్నందున సమావేశ వేదిక వద్ద పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. హెలిప్యాడ్ నుండి గ్రామంలో వచ్చే దారిలో స్వాగత తోరణాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులకు ఘనంగా స్వాగతం పలికేలా అధికారులు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డైట్ సెట్ ఫలితాల్లో ర్యాంక్‌లు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు







**జన్నారం, మే 30 (ప్రజాజ్యోతి) :** శనివారం రోజు వెలువడిన డైట్ సెట్ ఫలితాల్లో జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు చదివిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు.జంగ అక్షర 2943 ర్యాంక్, పోతు రక్షిత 3614 ర్యాంక్, జెల్ల హారిక 5871 ర్యాంక్,గూడ చందన 7012 ర్యాంక్, జాడి హారిక 8804 ర్యాంక్ లు సాధించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజిత్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందనడానికి వీరు సాధించిన ర్యాంకులే నిదర్శనమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ విజిత్ కుమార్, అధ్యాపక బృందం బాపూరావు,సాయి కుమార్, రవీందర్,నాగేశ్వరావు, మోహన్ ,శశికళ, దేవేందర్, దుర్గం స్వరూప, కరుణాకర్,కుమారస్వామి,శివరాం లు ర్యాంక్ లు సాధించిన విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పొగాకు ఉత్పత్తులతో క్యాన్సర్ ముప్పు

– అవగాహన కల్పించిన వైద్య సిబ్బంది




**నేరడిగొండ, మే 30 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో శనివారం ప్రపంచ పొగాకు వ్యతి రేక దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలపై ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎ.సంతోష్ మాట్లాడుతూ.. పొగాకు, ధూమపానం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని, ప్రతి ఒక్కరూ వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని సూచించారు. యువత పొగాకు బారిన పడకుండా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా హెల్త్ సూపర్‌వైజర్ బి.స్వర్ణలత, ల్యాబ్ టెక్నీషియన్ ఉత్తమ్ సింగ్, హెల్త్ అసిస్టెంట్లు సాయన్న, శ్రీనివాస్ రెడ్డి మరియు ఆసుపత్రి సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నమ్మాళ్వార్ తిరునక్షత్రం

– రెండు రోజులు దివ్య ప్రబంధం అను సంధానం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 30, (ప్రజాజ్యోతి) :** నమ్మాళ్ వార్ తిరునక్షత్ర ఉత్సవాన్ని శనివారం స్థానిక వాల్మీకి నగర్ రామాలయంలో అత్యంత వైభవంగానిర్వహించారు. ముందు రోజు సాయంకాలం నమ్మాళ్ వార్ అనుగ్రహించిన. తిరువాయ్ మెజి దివ్య ప్రబంధ పారాయణం ప్రారంభించారు. తిరునక్షత్రం పురస్కరించు కొని వేద మంత్రాలతో ఆళ్వార్ మూర్తులకు పంచామృత అభిషేకం చేసారు. పండితులు రామకన్నన్, డాక్టర్ కోవెల శ్రీనివాసాచార్య, రామానుజాచార్య, టికే ఆచార్య సౌమిత్ ,గోవిందుల శ్రీనివాసాచార్యలు ప్రబంధ పారాయణం చేశారు. నమ్మాళ్ వార్ వైభవాన్ని భక్తులకు వివరించారు. ఆలయ ఉత్సవ కమిటీ భక్తులకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చారు. కార్యక్రమంలో రఘురాజ్, జానకీ ధర్మాగౌడ్, వైద్యులు హన్మంత్ రెడ్డి,వాణీ వినోద్ కుమార్, ఆలివేలులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టును

ఖండించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం



**మంచిర్యాల, మే 30 (ప్రజా జ్యోతి) :** మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టును తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు శనివారం ఖండించారు . హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఈనెల 26న జరిగిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం దుర్మార్గమని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు ఖండించారు. ఈ సమావేశంలో సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోవడం, కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, కార్మికుల హక్కులు, సంక్షేమం, ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై బాల్క సుమన్ మాట్లాడారని తెలిపారు. సింగరేణిలో ఓబీ, డీజిల్ వ్యవహారాలు, రాజస్థాన్ పవర్ ప్లాంట్ నిర్మాణం, కొత్త బొగ్గు గనుల అనుమతులు, బొగ్గు నిల్వలకు సంబంధించిన అంశాలపై ఆయన ప్రశ్నించారన్నారు. అయితే ఆ వ్యాఖ్యలను హిం సను ప్రేరేపించేలా ఉన్నాయని పేర్కొంటూ అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని సంఘం నాయకులు విమర్శించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం పోరాడే గొంతులను అణచివేసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలి పారు. అలాగే ప్రభుత్వ పెద్దలు చేసిన కొన్ని వ్యాఖ్యలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిపై మాత్రమే కేసులు నమోదు చేయడం ద్వారా ప్రభుత్వం చట్టాన్ని తనకు అనుకూలంగా మలుచుకుంటోందని ఆరోపించారు. “సత్యమేవ జయతే” అనే నానుడి ప్రకారం చివరకు చట్టమే గెలుస్తుందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం విశ్వాసం వ్యక్తం చేస్తున్నదని అన్నారు.అక్రమ అరెస్టులకు భయపడకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో, శాంతియుతంగా సింగరేణి కార్మికులకు రావాల్సిన హక్కులు, సంక్షేమం, ఆర్థిక ప్రయోజనాల కోసం పోరాటాలు కొనసాగిస్తామని నాయ కులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేష్, కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు గడ్డం రమణారెడ్డి, ఎండి లాల తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మే 30 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జూన్ 2న ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగే



వేడుకలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు, ఆహ్వానితులకు ఆహ్వానాలు అందేలా చూడాలని సూచించారు. వేదిక ఏర్పాట్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు బందోబస్తు తదితర ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించే శాఖల స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేడుకల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, జెడ్పీ సీఈవో యాదయ్య, సీపీఓ హరికృష్ణ, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 1 నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ప్రారంభం

- ఇంటర్‌లో కొత్తగా ఏసీఈ గ్రూప్ ప్రవేశపెట్టిన విద్యామండలి
- విద్యార్థులకు డిజిటల్ బోధన, పోటీ పరీక్షల ప్రత్యేక శిక్షణ
- జిల్లాలో 12 కళాశాలల్లో ప్రవేశాలకు ఆహ్వానం

వనపర్తి, మే 30 (ప్రజాజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు జూన్ 1 నుంచి 2026–27 విద్యా సంవత్సరానికి పునఃప్రారంభం కానున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి తెలిపారు. జిల్లాలో వనపర్తి, కొత్తకోట, ఆత్మకూర్, పెబ్బేరు, శ్రీరంగాపూర్, పాన్‌గల్, ఖిల్లాఘన్‌పూర్,



వీపనగండ్ల, గోపాల్‌పేట, పెద్దమందడి ప్రాంతాల్లో మొత్తం 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులతో పాటు కొన్ని చోట్ల హెచ్‌ఈసీ, వృత్తి విద్యా కోర్సులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల పోటీ పరీక్షల సన్నద్ధత కోసం ప్రతి కళాశాలలో డిజిటల్ బోధన సదుపాయాలు కల్పించడంతో పాటు ఫిజిక్స్ వాలా సహకారంతో ఈఏపీసెట్, నీట్, ఐఐటీ–జేఈఈ, క్లాట్ పరీక్షలకు ప్రత్యేక డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి అకౌంటెన్సీ, కామర్స్ అండ్ ఎకనామిక్స్ (ఏసీఈ) అనే కొత్త గ్రూపును ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అలాగే ప్రథమ సంవత్సరం సిలబస్ పూర్తిగా సవరించబడిందని, పాఠ్యపుస్తకాలు ఇప్పటికే కళాశాలలకు చేరాయని పేర్కొన్నారు. సైన్స్ విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టుల్లో 15 మార్కుల ప్రాక్టికల్స్ ప్రవేశపెట్టగా, గణితశాస్త్రం, భాషా, హ్యూమానిటీస్ సబ్జెక్టుల్లో అంతర్గత మూల్యాంకనానికి ప్రాధాన్యం పెంచినట్లు వివరించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు పొందుతూ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, డిజిటల్ బోధన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కోరారు.

## ఇండ్ల గణనను పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 30(ప్రజా జ్యోతి ప్రతినిధి): జనాభా గణన–2027లో భాగంగా చేపడుతున్న ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



సూచించారు.శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి సంబంధించిన వివరాలను సేకరించేందుకు వచ్చిన ఎన్యుమరేటర్లకు జిల్లా కలెక్టర్ స్వయంగా అవసరమైన సమాచారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన,వివిధ వర్గాల ప్రజలకు రిజర్వేషన్ల అమలు వంటి అంశాల్లో జనాభా గణన కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అందువల్ల జిల్లాలోని ప్రజలు సంబంధిత అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన వివరాలను సక్రమంగా అందించి,జనాభా గణన విజయవంతానికి సహకరించాలని కోరారు.ఇండ్ల గణన ద్వారా సేకరించే సమాచారం భవిష్యత్ ప్రణాళికలు,సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఉపయోగపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

మహబూబ్‌నగర్, మే 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామయ్యబౌలి వద్ద జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కృష్ణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి పురవీధుల గుండా శిల్పారామం వరకు కొనసాగింది. అనంతరం పాల్గొన్న అధికారులు, సిబ్బంది మానవహారంగా ఏర్పడి పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డా. కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా పొగాకు వాడకం వల్ల కలిగే ప్రాణాంతక వ్యాధులు, క్యాన్సర్ ముప్పులపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ థీమ్ "అమ్మాస్కింగ్ ద అప్పీల్ : కౌంటేరింగ్ నికోటిన్ అండ్ టొబాకో అడిక్షన్" అని పేర్కొన్నారు. సిగరెట్లు, బీడీలు, హుక్కా, గుట్కా, ఖైనీ, జర్దా వంటి పొగాకు ఉత్పత్తుల్లో నికోటిన్ ఉండి, అది త్వరగా వ్యసనానికి గురిచేస్తుందని తెలిపారు. పొగాకు వినియోగం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, నోరు మరియు గొంతు క్యాన్సర్లు, గుండె జబ్బులు, పక్షవాతం వంటి




తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా పొగ తాగడం కంటే పొగాకు నమలడం వల్ల సుమారు 30 రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారని తెలిపారు. ధూమపానం చేసే వ్యక్తుల పక్కన ఉండే కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లలు మరియు వృద్ధులు కూడా సెకండ్‌హ్యాండ్ స్మోకింగ్ కారణంగా అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. పొగాకు అలవాటును పూర్తిగా మానుకోవడం ద్వారా క్యాన్సర్ ముప్పు తగ్గి గుండె, ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఆయుష్షు కూడా పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డా. శశికాంత్, చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ అధికారి డా. పులి విద్య, డా. విజయ్, డా. మమత, హెల్త్ ఎడ్యుకేటర్లు నాగరాజు శెట్టి, హన్మంతు, నాగరాజు, సీహెచ్‌ఓ వరమ్మ, అశోక్‌రాజు, డీపీఓ సీతారాం, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అడ్డుకోవాలి – కలెక్టర్ ఆదర్శ్ సురభి

- పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలి – ఎస్పీ సునీతా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, మే 30 (ప్రజాజ్యోతి): బాలికలు బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ ఉన్నత విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ఆరోగ్యం, వరి కొనుగోలు, ఉచిత బస్సు ప్రయాణం తదితర అంశాలపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ రక్తహీనత నివారణపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సోషల్ ఎలిమెంట్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అవసరమైనప్పుడు ధైర్యంగా "నో" చెప్పే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం మహిళా సంఘాలు, ఎఫ్‌పీఓలకు





భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన స్నేహా (కిశోర బాలికల సంఘాలు) మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలు ప్రధాన మంత్రి, స్పీకర్, ఎంపీల పాత్రలు పోషిస్తూ మహిళా సంక్షేమం, బాల్య వివాహాల సమాచారాన్ని వెంటనే 1098 హెల్ప్‌లైన్‌కు తెలియజేయాలని కోరారు. జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి మాట్లాడుతూ బాలికలు మధ్యలో చదువు మానకుండా ఉన్నత విద్యను కొనసాగించాలని సూచించారు. పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, సామాజిక మాధ్యమాలు, యాంటీ సంబంధించిన చెక్కులను కలెక్టర్ అందజేయగా, బాలికల సంరక్షణకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ ఉమాదేవి, డీఎస్పీ బాలాజీ నాయక్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య అవగాహన పెంపునకు మాక్ పార్లమెంట్ దోహదం:అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల మే 30(ప్రజా జ్యోతి ప్రతినిధి): మహిళలు ప్రస్తుతం అనేక రంగాల్లో ప్రతిభ చాటుతూ ముందంజలో ఉన్నారని,మహిళా





సాధికారత ద్వారానే వివక్ష రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ నర్సింగరావు పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా సంక్షేమ వారోత్సవాల్లో శనివారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని స్నేహ సంఘాల సభ్యులతో మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,యూనిసెఫ్ సహకారంతో బాలికల సర్వతోముఖాభివృద్ధి కోసం జిల్లాలోని అన్ని గ్రామాల్లో స్నేహ సంఘాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థ, నాయకత్వ నైపుణ్యాలు,ప్రజా సమస్యల ప్రస్తావన,ప్రశ్నించే ధోరణి వంటి అంశాలపై బాలికల్లో అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ ఉపయోగపడుతుందని అన్నారు.
స్నేహ సంఘాల ద్వారా బాలికలు తమ గ్రామాల్లో బాల్య వివాహాలు, నిరక్షరాస్యత వంటి సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.
ఈ సందర్భంగా బాలికలు మాక్ పార్లమెంట్‌లో జిల్లాలోని వివిధ సమస్యలను ప్రస్తావించారు.పలు పాఠశాలల్లో మరుగుదొడ్ల కొరత,ఉన్నచోట పరిశుభ్రత లోపించడం, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల అవసరం,రవాణా సౌకర్యాల కొరత తదితర అంశాలను వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు.అనంతరం బాలికలు ఐడీఓసీలోని పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను సందర్శించి,వాటి పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ రాష్ట్ర సమన్వయకర్త మురళి,డీఆర్‌డీఓ ముషాహిదా బేగం,ఏపీడీ శ్రీనివాస్,డీడబ్ల్యూఓ సునంద,డీఈఓ విజయలక్ష్మి ,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ

-అంగన్వాడి టీచర్ కన్నతల్లి తర్వాత టీచరే తల్లి వంటిది:సర్పంచ్ నిర్మల బాయ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి): తెలంగాణలోని అంగన్వాడీలను బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మ మాట–అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా జక్లేర్ గ్రామంలోని నాలుగు అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ఏకరూప దుస్తులు (యూనిఫాం)లను పంపిణీ చేశారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని జక్లేర్ గ్రామంలోని 4 అంగన్వాడి కేంద్రాలలో ప్రీ–ప్రైమరీ విద్యనభ్యసించే పిల్లలందరికీ ప్రభుత్వ పాఠశాలల తరహాలోనే ఏకరూప దుస్తులను (యూనిఫాంలు) ఉచితంగా పంపిణీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ నిర్మల బాయ్ అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి చిన్నారులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల బాయ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రైవేటు నర్సరీ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడానికి, విద్యా వ్యవస్థలో మార్పు తెచ్చేందుకు సర్కార్ కీలక నిర్ణయం తీసుకొని అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడంతోపాటు చిన్నారులకు ఏకరూప దుస్తులు అందించడం సంతోషంగా ఉందన్నారు. అంగన్వాడీ టీచర్లు కూడా ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలకు అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుకునే చిన్నారులకు క్రమశిక్షణ, పాఠశాల వాతావరణంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని,చిన్న పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్‌వాడీ టీచరే తల్లి వంటి వారన్నారు. వారిని ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల బాయ్ , మాధవరావు,వార్డు సభ్యులు అనిల్,రుకేష్, కృష్ణయ్య,అంగన్వాడి కార్యకర్తలు రామేశ్వరి మహేశ్వరి,సుశీలమ్మ,ముంతాజ్ బేగం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## యువతలో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువల పెంపుదలకు మాక్ పార్లమెంట్ దోహదపడుతుంది: జిల్లా ఎస్పీ జానకి


మహబూబ్‌నగర్, మే 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) యువతలో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు.
జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ఐడీఓసీ కార్యాలయంలో కౌమార దశలో ఉన్న విద్యార్థుల కోసం మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తుకు పునాదులని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, పాలనా విధానాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని ఆమె అన్నారు. మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమస్యల పరిష్కార సామర్థ్యం, సామాజిక బాధ్యత పెంపొందుతాయని వివరించారు. అదేవిధంగా కౌమార దశలో ఉన్న విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి, సైబర్ భద్రత, బాల్య వివాహాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళలు మరియు బాలికల రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మంచి ఆరోగ్యం, సమతుల ఆహారం, సురక్షిత జీవన విధానం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని ఎస్పీ సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని, విద్యతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. సమాజాభివృద్ధిలో యువత చురుకైన పాత్ర పోషించాలని, దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పార్లమెంట్ కార్యకలాపాలను అనుకరిస్తూ వివిధ ప్రజా సమస్యలపై చర్చించి తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.
ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ అధికారి నర్సింహులు, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా, ఇతర అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు వేగవంతం చేస్తాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మహబూబ్‌నగర్, మే 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఉమ్మడి పాలమూరు జిల్లాలో పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు అన్ని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేసి చరిత్రలో నిలిచిపోయే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర మండలం అజిలాపూర్ గ్రామంలో రూ.32.05 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి అభివృద్ధి, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డితో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా అజిలాపూర్, గద్దెగూడెం, వెంకటాయపల్లి గ్రామాలకు చెందిన 1400 ఎకరాల ఆయకట్టుకు కోయిల్‌సాగర్ నుంచి సాగునీరు అందుతుందని తెలిపారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చి ఉమ్మడి పాలమూరు జిల్లాలో పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా తదితర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పాలమూరు –రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పూర్తి చేశామని చెప్పడం అసత్యమని, ఇప్పటి వరకు ఒక్క ఎకరాకు కూడా నీరు అందలేదని అన్నారు. జూన్ 4, 5 తేదీల్లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో కలిసి ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, పెండింగ్ పనులను పరిశీలించి అవసరమైన నిధులు విడుదల చేస్తామని వెల్లడించారు. జూరాల నుంచి ప్రారంభించి కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, నార్లాపూర్, ఉద్దండాపూర్ రిజర్వాయర్లను సందర్శించి భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, పెండింగ్ బిల్లుల చెల్లింపులకు అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ, పునరావాసం, పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరించి పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ సహా అన్ని పెండింగ్ పనులను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కొడంగల్, నారాయణపేట, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్



పనులను వచ్చే రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కోరిన చౌదరిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి సానుకూలంగా స్పందించిన మంత్రి, దానిని మంజూరు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కోయిల్‌సాగర్ కాలువల మరమ్మతులకు రూ.150 కోట్లు మంజూరు చేస్తే అదనంగా 22 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని తెలిపారు. చౌదరిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ.87 కోట్ల ప్రతిపాదనలు పంపామని, వాటికి అనుమతులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా ఎస్పీ డి. జానకి, సర్పంచ్ అనంతమ్మ, మాజీ జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
కొనుగోలు కేంద్రం సందర్శన : అజిలాపూర్ శివారులో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి సందర్శించారు. కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు, కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) చెల్లింపులపై రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన అనంతరం ఎంఎస్పీ మొత్తాలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని రైతులు మంత్రులకు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మతోన్మాద విధానాలను తిప్పి కొట్టాలి

**– సిఐటియుజిల్లా ఉపాధ్యక్షులుచిట్యాల సోమన్న**



పాలకుర్తిమే 31 ప్రజాజ్యోతి : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పి కొట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న అన్నారు శనివారం మండల కేంద్రంలో సిఐటి యు 56వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సిఐటియు జెం డాను ఆవిష్కరించారు. అనంతరం సోమన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికుల హక్కులను పెట్టుబడి దారులకు కట్ట బెడుతుందని అన్నారు. పెట్టుబడిదారి ప్రయోజనాలు తప్ప కార్మికుల ప్రయోజనాలు కేంద్ర ప్రభుత్వం పట్టించుకో వడంలేదని, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్స్ కార్మికుల పలిట ఉరితళ్ళుగా మారాయని అన్నారు, కార్మికులపై పని భారం పెంచే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడిదని ప్రశ్నించారు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతుంటే అణిచి వేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ విధానాల వలన దేశానికి ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలు చేయకుం డా.అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం లెక్కించాలంటే కార్మికుల కుటుంబ కనీస అవసరాలు పరిగణంలోకి తీసుకోవాలని ఆలోచన ప్రభుత్వం ఎందుకు చేయలేదని, పెరిగిన ధరల కనుగుణంగా పెంచాలని కార్మికుల కనీస వేతనం 26వేలకు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు పెండ్లి భాస్కర్, ఏనుగ తల వెంకన్న, షేర్ సమ్మయ్య, పరశు రాములు, తోటరాజు, కత్తుల అశోక్, ఎల్లయ్య, దామోదర్, ఫరీద్, రాజు, సమ్మయ్య, సారయ్య, ఉప్పలయ్య, సోమ చంద్రు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రంలో మూడు రోజులుగా తాగునీరు లేక రోగులు,ప్రజల ఇబ్బందులు

**– బీజేపీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్**



నర్సంపేట మే 30 (ప్రజా జ్యోతి) : నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ వందలాది మంది రోగులు,వారి బంధువులు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రం గత మూడు రోజులుగా తాగునీరు లేక నిరుపయోగంగా మారిందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆవేదన వ్యక్తం చేశారు.వేసవి తీవ్రత అధికంగా ఉన్న ఈ సమయంలో ఆసుపత్రికి వచ్చే రోగులు,వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో శుద్ధమైన తాగునీరు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు బయట నుంచి నీరు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చలివేంద్రంలో తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని గూడూరు సందీప్ డిమాండ్ చేశారు.ఎండల తీవ్రత కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరంగా శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రతి మాదిగ, మాదిగ ఉప కులాల పల్లెలను తాకుతాం

**– చదువు, ప్రాధాన్యతను, వివరిస్తాం**

**– వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జ్**



నర్సంపేట మే 30 (ప్రజా జ్యోతి) : ప్రతి మాదిగ మాదిగ ఉపకులాల పల్లెలను తాకుతూ చదువు ప్రాధాన్యతను వివరిస్తూ మాదిగ,మాదిగ ఉప కులాల విద్యార్థినీ విద్యార్థులను చైతన్యపరచటమే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ప్రధాన లక్ష మనీ ఎమ్మార్పీఎస్ ఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరు ఆనందరావు మాదిగ స్పష్టం చేసినారు. వరంగల్ జిల్లా పరిధిలోని నర్సంపేట మండలంలోని గురజాల గ్రామంలో పర్యటించి చదువుతోనే మానవాళికి సమస్త అవకాశాలు ముందుకు రావడానికి అవకాశం అని చదువుతూనే సమాజంలో గౌరవం ఒక ఉన్నత స్థాయిలో జీవించటానికి అవకాశం ఉందని ఆయన తెలియజేసినారు. గ్రామంలో చిన్నపల్లి రవి మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆనందరావు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్, జూలై మాసంలో సామాజిక ఉద్యమాల రథసారథి పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో గోటు విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటనను నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలియజేసినారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగనాయకత్వంలో భారతీయ కుల సమాజంలో ఉమ్మడి రిజర్వేషన్ విధానాన్ని సామాజికంగా ఎస్సీ జాబితాలోని 59 కులాలకు సమన్యాయ పంపిణీ జరగాలని ప్రధాన డిమాండ్తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనూ తెలంగాణ రాష్ట్రంలోనూ అలుపెరగని ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు మందకృష్ణ మాదిగ కి ఉందని అదేవిధంగా ఆ పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను నేడు మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు చదువుకు దూరం కాకుండా మధ్యలో చదువు మానేయకుండా నిరంతరం చదువే ప్రాధాన్యతగా చేసుకొని ముందుకెళ్లాలని ప్రధాన లక్ష్యంతో మాదిగ, మాదిగ ఉపకులాల విద్యార్థిని విద్యార్థులు ముందుకు వెళ్లాలని కోరినారు ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థి సమాఖ్య వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ ప్రభాకర్ మాదిగ దూడల కుమారస్వామి,మాదిగ దక్క సంపత్ మాదిగ, దౌడ్ సురేష్ మాదిగ,నవీన మాదిగ, ప్రసన్న మాదిగ సురేష్ మాదిగ కొమురక్క మాదిగ,లక్ష్మీ మాదిగ, ప్రదీప్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 30 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాద చౌక్ వద్ద కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న నాయకుడని, అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, పాక్స్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, సర్పంచ్ హసీనా బాను, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్, మాజీ ఎంపీపీ రాణి బాయి, సీనియర్ నాయకులు వామన్ రావు, గుడాల శ్రీనివాస్, బుర్రి శివరాజు, మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేదల కష్టకాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి

# ఆర్థిక భరోసాగా నిలుస్తోంది

- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం
- ఆపదలో అండగా ప్రజా ప్రభుత్వం



**ఏటూరునాగారం, మే 30 ప్రజా జ్యోతి :** పేద ప్రజలకు ఆర్థిక ఇబ్బందుల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న. జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్‌లు పేర్కొన్నారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న గారి ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలంలోని 12 మంది లబ్ధిదారులకు రూ. 3,80,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ, అనారోగ్యం, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందించడం ద్వారా బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా సెక్రెటరీ ఎండి ఖలీల్ ఖాన్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూర్ బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ఆర్టీఏ సభ్యుడు వసంత శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా నాయకులు తాజుద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఒ వార్డు సభ్యుడు వావిలాల నర్సింహారావు, జిల్లా యువజన ఉపాధ్యక్షుడు సర్వ అక్షత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, సర్పంచ్ గద్దల నవీన్, మండల యువజన అధ్యక్షుడు గంట కృష్ణ ఠాగూర్, టౌన్ యువజన అధ్యక్షుడు బండారు లక్కి, మండల యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ సర్వ సాయి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సిరాజ్, వార్డు సభ్యులు ఉమ్మగాని రమేష్, నగవత్ కిరణ్, చామర్తి కిషోర్, కే. రంజిత్, మండల నాయకులు గంపల శివ, గోపాల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్ దుష్ప్రచారం

**– రైతుల పేరుతో రాజకీయాలు చేయొద్దు – కాంగ్రెస్ నాయకులు. గుడ్ల దేవేందర్– ఇర్సవడ్ల వెంకన్న**



**ఏటూరునాగారం, మే 30 ప్రజా జ్యోతి :** ధాన్యం కొనుగోళ్ల విషయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, రైతులను తప్పుదోవ పట్టించేలా దుష్ప్రచారం చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో శనివారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు చేస్తోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో "వరి వేస్తే ఉరి" అన్న విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు గుర్తు చేసుకోవాలని, ఇప్పుడు రైతుల పేరుతో రాజకీయాలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు ప్రచారాలు చేస్తున్న బీఆర్ఎస్‌కు రాజకీయ లబ్ధి చేకూరదని అన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను నమ్మకుండా ప్రజలు వాస్తవాలను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా సెక్రటరీ ఎండి ఖలీల్ ఖాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూర్ బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ఆర్టీఏ సభ్యుడు వసంత శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా నాయకులు తాజుద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఒ వార్డు సభ్యుడు వావిలాల నర్సింహారావు, జిల్లా యువజన ఉపాధ్యక్షుడు సర్వ అక్షత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, సర్పంచ్ గద్దల నవీన్, మండల యువజన అధ్యక్షుడు గంట కృష్ణారెడ్డి, టౌన్ యువజన అధ్యక్షుడు బండారు లక్కి, మండల యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ సర్వ సాయి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సిరాజ్, వార్డు సభ్యులు ఉమ్మగాని రమేష్, నగవత్ కిరణ్, చామర్తి కిషోర్, కె. రంజిత్, మండల నాయకులు గంపల శివ, గోపాల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పనులు లేకుండానే బిల్లులు

**– పంచాయతీల్లో అవినీతి – ప్రజాధనాన్ని దోచుకున్న వారిని వదిలిపెట్టం – మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 30, (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముందు ప్రత్యేక అధికారుల పాలనలో పరకాల నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలు అవినీతికి నిలయాలుగా మారాయని, కోట్ల రూపాయల ప్రజాధనం దోపిడీకి గురైందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. నియోజకవర్గంలోని సర్పంచులు, ఉపసర్పంచులతో నిర్వహించిన సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన అంశాలను ప్రస్తావిస్తూ, పనులు చేయకుండానే బిల్లులు పొందడం, అక్రమ మొరం తవ్వకాల ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం, బతుకమ్మ పండుగ ఏర్పాట్లు లేకుండానే నిధులు డ్రా చేయడం, మిషన్ భగీరథ నుండి గ్రావిటీ ద్వారా నీటి సరఫరా జరుగుతున్న గ్రామాల్లో మోటార్లు కాలిపోయినట్లు తప్పుడు బిల్లులు సృష్టించడం, కొత్త వీధి దీపాలు పెట్టుకున్న పెట్టినట్లు, ట్రాక్టర్ రిపేర్లు లేకున్న మరమ్మతుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం వంటి అక్రమాలు జరిగాయని తెలిపారు. కొన్ని చోట్ల ఎంబీ రికార్డులు లేకుండానే బిల్లులు చెల్లించారని, ఇప్పుడు ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వాటిని చెల్లించాలని ఎంపీడీఓలు, ఎంపీఓలు సర్పంచులపై ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపించారు. అవినీతికి పాల్పడిన వారిని రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అధికార పార్టీ నాయకుల మెప్పు కోసం కొందరు అధికారులు బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచులు, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్నారని, ఇటువంటి రాజకీయ పక్షపాత ధోరణిని వెంటనే విరమించుకోవాలని హెచ్చరించారు.ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నాటి నుంచి గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు పరకాల, నడికూడ, ఆత్మకూర్, దామెర, గీసుగొండ, సంగెం మండలాల గ్రామ పంచాయతీల్లో జరిగిన అన్ని పనులు, నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపులపై విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని, ప్రజాధనాన్ని దోచుకున్న అధికారులు, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లను కలిసి కోరనున్నట్లు చల్లా ధర్మారెడ్డి తెలిపారు.

## పంట పొలాల్లో చెలరేగిన మంటలు

**అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ సిబ్బంది తీవ్ర యత్నం**





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 30 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా పంట పొలాల్లో నిల్వ ఉంచిన కొయ్య కాళ్లకు మంటలు అంటుకుని భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీంతో మంటలు వేగంగా వ్యాపించి పరిసర ప్రాంతాలకు వ్యాపించాయి. గ్రామ సర్పంచ్ సరిత వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో 2 ఫైర్ ఇంజన్లు ఘటన స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమించారు.

## వెల్లంపల్లిలో గులాబీ జోష్

**కాంగ్రెస్ వీడి బీఆర్ఎస్‌లో చేరిక**





**పరకాల, మే 30, (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రావణ్ కుమార్, నాయ కుడు ఐరబోయిన అజయ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ అధ్యక్షుడు యాట వీరస్వామి ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరగా, ఆయన వారిని సాదరంగా ఆహ్వా నించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పో యిందని, బీఆర్ఎస్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తించిన ప్రజలు తిరిగి పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఆర్డీఓను కలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**పరకాల, మే 30, (ప్రజాజ్యోతి) :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని నూతనంగా వచ్చిన ఆర్డీఓ వెంకన్నను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం విద్యారంగ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని శిథిల అవస్థలు ఉన్న ప్రభుత్వ పాఠశాలను నూతన బిల్డింగ్ నిర్మించాలి. పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు అందించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ పట్టణ అధ్యక్షుడు, బొచ్చు ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్య డు హేమంత్,పట్టణ కార్యదర్శి సాయి తేజ, ప్రవీణ్, బన్నీ పాల్గొన్నారు.

## ములుకనూరు సంఘ ఉద్యోగులకు నేత్ర వైద్య శిబిరం



**భీమదేవరపల్లి, మే 30 ప్రజా జ్యోతి :** ములుకనూరు సంఘ హెడ్ ఆఫీస్ ఆవరణలో శనివారం శరత్ మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి, హనుమకొండ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ మౌనిక 103 మంది సంఘ ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందజేశారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన చికిత్స పొందాలని సూచించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, జనరల్ మేనేజర్ ఎం. రాంరెడ్డి, సంఘ కార్యవర్గ సభ్యులు, శరత్ మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి సిబ్బంది, సంఘ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరను తగ్గించాలి

- సీపీఐ ఎంఎల్ మాస్ లైన్
- రఘునాథపాలెం మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్ డిమాండ్




**రఘునాథ పాలెం: ప్రజా జ్యోతి**
పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను తగ్గించాలని ఎస్ ఐ ఆర్ నో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రఘునాథపాలెం మండలం మంచుకొండ సెంటర్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు ఎలాంటి ధరలు పెంచాలని ప్రజలకు హామీ ఇచ్చి తీరా ఎన్నికల తర్వాత మాట మార్చి విపరీతంగా పెట్రోల్ డీజిల్ వంటా గ్యాస్గే ధరలు పెంచిందని మరోవైపు సార్ పేరుతో ఓట్లు తొలిగింపుకు కుట్ర చేస్తూ ప్రజల్ని గందరగోళ పరుస్తూ ఉంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు మోడీ మాయమాటలకు కుళ్ళ కుతంత్రాలకు మతం ముసుగులో చేస్తున్న విభజన రాజకీయాలను ప్రజలందరూ అర్థం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాల్లో రైతు పట్ల అనుసరిస్తున్న విధానాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు అన్ని వర్గాల ప్రజలు పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు కే లోతు. పాపారావు. ధరావతు లక్ష్మణ్ మేక రామనాథం గోనగంటి వీరబాబు నాగం సూర్యనారాయణ కె లోతు. వెంకన్న. భూక్య శంకర్ పుప్పాల రామారావు. భానోత్ రాము ఇస్లావతు. రమేష్ .కే లోతు.భజన్. చలమల .లక్ష్మీనారాయణ ఆడేపు.సత్యం ఆడెపు సంగయ్య ముత్తిలింగం వెంకన్న రామయ్య ధరావతు. రవి వై వెంకట్రామయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు

- మండలానికి చేరుకున్న 16,840 పుస్తకాలు
- జూన్ 2 న విద్యార్థులకు పంపిణీకి ఏర్పాట్లు




**నేలకొండపల్లి, మే 30 ప్రజా జ్యోతి :**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ ఏడాది నోట్ పుస్తకాలను కూడ అందించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పేర్కొన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాల లకు మొత్తం 16,840 నోట్ పుస్తకాలు అందినట్లు తెలిపారు. జూన్ 2 న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించేందుకు ఏర్పాట్లు 'చేసినట్లు తెలిపారు. ఉచిత పాఠ్య పుస్తకాలు జూన్ 12 న పాఠశాలలు ప్రారంభం రోజున అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో "అందించే సౌకర్యాలను వివరిస్తూ... విద్యార్థుల సంఖ్య నమోదు ను పెంచాలని సూచించారు. బడి బాట పిల్లల సంఖ్య ను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించేలా తల్లిదండ్రులను ఒప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ లు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ అంగన్వాడీ
# కేంద్రం నందు బడి బాట పోగ్రాం నిర్వహణ



**చింతకాని మే30ప్రజాజ్యోతి ప్రతినిధి** :ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా నాగులవంచ అంగన్వాడీ కేంద్రం నందు బడి బాట పోగ్రామ్ నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు హాజరై వారు మాట్లాడుతూ.మొదటి 1000 రోజుల పై అవగాహన,తల్లి పిల్లల పోషణ, పరిశుభ్రత,బాల్యారంభ అభివృద్ధి లో కుటుంబ సభ్యుల పాత్ర,అంగన్వాడీ కేంద్ర కార్యకలాపాలు గురించి వివరించారు.తల్లులు,పిల్లలకు పోషకాహారం పంపిణీ చేసి,గర్భిణీ గృహ సందర్శన చేశారు.అంగన్వాడీ లో లభిస్తున్న పోషకాహారం,ప్రీస్కూల్ సేవలను వినియోగించుకోవలసిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, మని, ఆశవర్కర్లు నాగేంద్ర సరస్వతి, పిల్లల తల్లి దండ్రులు మొదలగు వారు పాల్గొన్నారు.

# వివోఏల సమ్మెకు తెలుగుదేశం పార్టీ మద్ధతు

**చింతకాని మే30 ప్రజాజ్యోతి ప్రతినిధి**
మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట 12 రోజులుగా వివోఏ లు శాంతియుత నిరవధిక సమ్మె చేస్తున్న వారికి చింతకాని మండల తెలుగుదేశం పార్టీ బృందం సంపూర్ణ మద్దతు తెలియజేసినది ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా చాలీచాలని 5000 రూపాయలు వేతనంతో గ్రామ దీపికలు పనిచేస్తున్నారని వారి కుటుంబాలు ఈ జీతాలు సరిపోక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారికి కనీస వేతనం నెలకు 20,000 రూపాయలు ఇవ్వాలని అలాగే సామాజిక భద్రత కింద వారి కుటుంబానికి బీమా సౌకర్యం వర్తింపచేయాలని సీనియర్లు గా పనిచేస్తూ హైయర్ ఎడ్యుకేషన్ నటువంటి వారిని సెర్ప్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఎందు సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని జీవో నెంబర్ 58 ని సవరించాలని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లు పట్ల సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు వీరి యొక్క కనీస డిమాండ్లు నెరవేర్చి వీరిని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు నాయకులు పెంట్యాల రామారావు తెలుగుదేశం పార్టీ నాయకులు గురజాల మాధవరావు నెల్లూరు శేషగిరి మల్లాది వెంకట సుధాకర్ వంకాయలపాటి రాధాకృష్ణ తదితర నాయకులు పాల్గొని గ్రామదీపికలకు సంఘీభావం తెలిపినారు




# మంటలు పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగితే కఠిన చర్యలు

– బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న




**బోనకల్, మే 30(ప్రజా జ్యోతి):**
ఇటీవల పొలాల్లో పంట అవశేషా లు, చెత్త, పొదలు, చెట్ల వేర్లను కాల్చడం వల్ల పెద్ద చెట్లు బలహీనపడి రోడ్లపై అడ్డంగా పడిపోతున్నాయి. దీనివల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు వాహనాలపై చెట్లు పడే ప్రమాదం ఉండి, ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉంది. మంటలు పెట్టడం వల్ల ఎటువంటి ప్రమాదాలు జరిగిన సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొనబడతాయని బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న అన్నారు. అందువల్ల రైతులు క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.రహదారుల పక్కన ఉన్న చెట్ల వేర్ల వద్ద లేదా సమీపంలో మంటలు పెట్టకూడదన్నారు.పొలాల్లో చెత్త, పొదలు, ఎండిన కొమ్మలను కాల్చేటప్పుడు పూర్తి భద్రతా చర్యలు తీసుకోవాలనీ,రోడ్డు పక్కన ప్రమాదకర స్థితిలో ఉన్న చెట్లు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.చెట్లు రహదారిపై పడే అవకాశం ఉన్నట్లయితే ముందస్తుగా అధికారులకు తెలియజేసి తొలగించే చర్యలు చేపట్టాలనీ అన్నారు.నిర్లక్ష్యంగా మంటలు పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయనీ తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ అందరి బాధ్యత. రైతులు సహకరించి ప్రమాదాలను నివారించాలని కోరారు.

# రూ.24 కోట్లతో నాలుగు చెక్ డ్యామ్‌లు నిర్మాణం

- సాగులోకి రానున్న 1200 ఎకరాల విస్తీర్ణం.
- చెరువులో అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు.
- కట్టుకాచారం పనులను పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ రమేష్ రెడ్డి



**నేలకొండపల్లి, మే 30 ప్రజాజ్యోతి :**
నూతనంగా రూ.24 కోట్ల తో చెక్ డ్యామ్ లు నిర్మిస్తున్నట్లు ఇరిగేషన్ ఈఈ రమేశ్రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కట్టుకాచారం చెక్ డ్యామ్ నిర్మాణ పనులను శనివారం పరిశీలించారు. సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తో నాలుగు చెక్ డ్యామ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. నూతనంగా పైనంపల్లి, కట్టుకాచారాం, శంకరగిరితండా, ఊటవాగు తండా లలో రూ.24 కోట్లతో చెక్ డ్యామ్ 'నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ చెక్ డ్యామ్ నిర్మాణాలలి వలన దాదాపు 1200 ఎకరాలు సాగులోకి రానున్నటు తెలిపారు. ఈ పనులను యుద్ధప్రాతిపధికన పూర్తి చేసి మూడు నెలలలో వినియోగంలోకి తీసుకరావాలని కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. చెక్ డ్యామ్ వలన భూగర్భజలాలు పెరుగుతుందని పేర్కొన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. చెరువులలో అనుమతులు లేకుండా,మట్టి ని తరలిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అదే విధంగా చేపల వేట సూచించారు. నీటి తరలింపును అడ్డుకుంటామన్నా. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు, జేఈ లు టి.నరేష్, రుత్విన్రెడ్డి, క్వాలీటీ కంట్రోల్ అధికారి రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ ఐక్యతే సీఐటీయు లక్ష్యం



- సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్
- దేశ కార్మిక ఉద్యమ చరిత్రలో సిఐటియు ఒక మైలురాయి
- బిల్డింగ్ రంగం మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబా (బుజ్జి మేస్త్రి)

**బోనకల్, మే 30(ప్రజా జ్యోతి):**
కార్మిక వర్గ ఐక్యతే సిఐటియు లక్ష్యం అని బోనకల్ మండల బిల్లింగ్ రంగన్న అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబా (బుజ్జి మేస్త్రి) అన్నారు. సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో సిఐటియు జెండాను సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్ తో కలిసి సిఐటియు సీనియర్ నాయకులు, బిల్డింగ్ రంగం మండల అధ్యక్షులు ఎస్ కే బుజ్జి మేస్త్రి ఆవిష్కరించారు. సిఐటియు మండల కన్వీనర్ గుగులోత్ నరేష్, బుజ్జి మేస్త్రి మాట్లాడుతూ.. కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ ప్రజాస్వామ్య విలువలు రక్షణ మతసామరస్యం పరిరక్షణ సామాజిక న్యాయం సాధన అనే మహోత్తర లక్ష్యాలతో 1970లో మే 30న సిఐటియు ఏర్పడిందని అన్నారు. సిఐటియు అనేది దేశ కార్మికు ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందనీ తెలియజేశారు. సిఐటియు కేవలం వేతనాల పెంపు నియమాల పరిరక్షణ కోసం మాత్రమే కాకుండా కార్మిక వర్గాన్ని సమాజ మార్పు దిశగా చైతన్యపరిచి సిఐటియు శక్తిగా ఎదిగిందని తెలిపారు. కార్మికుడు కేవలం తన పని స్థలంలో వచ్చిన సమస్యలతో పరిమితం కాకుండా దేశ రాజకీయాలు ఆర్థిక విధానాలు సామాజిక మార్పులపై అవగాహన కలిగి ఉండాలని భావించి కార్మికులతో రాజకీయ చైతన్యం ప్రబోధించడంలో సిఐటియు ప్రత్యక్ష పాత్ర పోషించిందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచే విధంగా ప్రైవేటీకరణ ప్రజా సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించి కార్పోరేట్ కరుణ ఉద్యోగ భద్రతను దెబ్బతీసే లేబర్ కోడ్స్ వాటి రూల్స్ కాంట్రాక్టర్ అండ్ అవుట్సోర్సింగ్ విధానాల ద్వారా కార్మికు వర్గాన్ని అసంఘటితకంగా మార్చే కుట్రలకు వ్యతిరేకంగా సిఐటియు నిరంతరం పోరాటం సాగిస్తుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్కే మీరా సాహెబ్, భూక్య శీను ,గుంటి శీను, పరసగాని శీను , బంధం గోవర్ధన్, గోపి, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక దారె కరువాయే

- దారికి అనుమతి ఇవ్వాలని తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేత




**అశ్వాపురం, మే 30, ప్రజా జ్యోతి పత్రిక**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో గత ఏడేళ్ల క్రితం నిర్మించిన స్మశాన వాటికకు ఇప్పటికీ సరైన రహదారి లేకపోవడం దురదృష్టకరం. గత కొన్ని ఏండ్లుగా గ్రామస్తులు దారి లేక పడుతున్న ఇబ్బందులు అంతా ఇంత కావు ఈ సమస్యని అశ్వాపురం సర్పంచ్ సదర్ లాల్, ఉపసర్పంచ్ తుళ్లూరు ప్రకాష్ శనివారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శవయాత్రలను బాబు జగ్జీవన్ రామ్ కాలనీతో పాటు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తీసుకెళ్లాల్సి వస్తోందని, దీంతో పెళ్లిళ్లు, పండుగలు, ఇతర శుభకార్యాల సమయంలో స్థానికులకు అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు కలెక్టర్, తహసీల్దార్లు మరియు ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పెద్దల సమాచారం మేరకు మల్లమ్మ సెంటర్ నుంచి చింతల చెరువు కట్ట వరకు గతంలో డొంక దారి ఉండేదని, ప్రస్తుతం అది కనుమరుగైందని తెలిపారు. కావున పాత రెవెన్యూ రికార్డులను పరిశీలించి రెవెన్యూ సర్వేయర్‌తో సర్వే నిర్వహించి, ఆ డొంక దారిని గ్రామపంచాయతీకి అప్పగించాలని కోరారు. దారిని అప్పగించిన వెంటనే గ్రామపంచాయతీ నిధులతో రహదారి నిర్మాణం చేపడతామని తెలిపారు. వర్షాకాలానికి ముందే ఈ ప్రక్రియ పూర్తయితే రహదారి నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని పేర్కొంటూ, గ్రామ ప్రజల శ్రేయస్సు దృష్ట్యా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రాకాసి ఆసుపత్రి..?

- ఉపాధ్యాయుడి జీవితాన్ని చీకటిలోకి నెట్టిన పియం బ్రదర్స్ ఆసుపత్రి తీరు..!
- రూ.5 లక్షల వైద్యం ఖర్చు..18రోజుల చికిత్స.. మూడు శస్త్రచికిత్సలు.. ఫలితం వికలాంగత్వమా..?
- వైద్యం పేరుతో దోపిడీ జరిగిందంటూ బాధిత కుటుంబం ఆగ్రహం
- ఠాగూర్ సినిమా సన్నివేశాన్ని తలపిస్తున్న చుంచుపల్లిలో గల ఆసుపత్రి వైద్య వివాదం..!
- వివాదాలకు కేరాఫ్‌గా మారిన పి.యం. బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్..?

**కొత్తగూడెం / చుంచుపల్లి, మే 30 (ప్రజాజ్యోతి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలోని పి.యం. బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అండ్ ప్రైమ్ రేడియో డయాగ్నోస్టిక్ ఆసుపత్రిపై మరోసారి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రాణాలు కాపాడాల్సిన ఆసుపత్రే ఓ కుటుంబాన్ని రోడ్డున పడేసిందంటూ బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. గతంలోనూ పలు వివాదాలతో వార్తల్లో నిలిచిన పి.యం. బ్రదర్స్ ఆసుపత్రిపై తాజాగా వచ్చిన ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. చీరాల రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భానోత్ నరేష్‌ను అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం చుంచుపల్లి మండలం లో గల పి.యం. బ్రదర్స్ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం అత్యవసర చికిత్స అందించాల్సిన సమయంలో ఆసుపత్రి వైద్యులు వరుసగా మూడు శస్త్రచికిత్సలు నిర్వహించి సుమారు 18 రోజుల పాటు ఆసుపత్రిలో ఉంచారని తెలిపారు. ఈ క్రమంలో వైద్యం కొరకు రూ.5 లక్షలకు పైగా ఖర్చు చేయించారని ఆరోపించారు. అయితే ఆరోగ్యం మెరుగుపడకపోగా చివరికి అత్యవసర పరిస్థితి ఉందంటూ పి. యం బ్రదర్స్ ఆసుపత్రి యాజమాన్యం విజయవాడ ఆసుపత్రికీ తరలించాలని సూచించినట్లు పేర్కొ న్నారు. విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు వెంటనే హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించడంతో వెంటనే హైదరాబాద్ కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. హైదరాబాద్‌లో చికిత్స అనంతరం నరేష్ కాలును తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 18 రోజుల పాటు పి. యం బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో సమయానికి సరైన వైద్యం అందించి ఉంటే తన భర్త కాలు కోల్పోయే పరిస్థితి వచ్చేది కాదని తమ వద్ద లక్షల రూపాయలు ఖర్చు చేయించి చివరకు జీవితాంతం బాధ మిగిల్చారని నరేష్ భార్య దేవి కన్నీరుమున్నీరయ్యారు. వీరికి మూడేళ్ల కుమార్తె, పది నెలల కుమారుడు ఉండగా తమ కుటుంబ భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిందని కుటుంబ సభ్యులు వాపోయారు.



**బ్రదర్స్ ఆసుపత్రి ఎదుట బాధిత కుటుంబ సభ్యుల ధర్నా**
ఉపాధ్యాయుడు భానోత్ నరేష్‌కు జరిగిన అన్యాయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు, బంధువులు చుంచుపల్లి మండల పరిధిలో గల పి.యం. బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదుట శనివారం ధర్నాకు దిగారు. సకాలంలో సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం చేయడం వలనే నరేష్‌కు ఒక కాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు.




లక్షల రూపాయలు ఖర్చు చేయించుకున్నప్పటికీ చివరకు మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు పంపించడం వెనుక అసలు కారణాలను వెల్లడించాలని ఆసుపత్రి వైద్యులను ప్రశ్నించారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆసుపత్రి సిబ్బంది స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు రంగప్రవేశం చేసి బాధితులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. తమకు



అన్యాయం జరిగిందని భావిస్తే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఆసుపత్రి ఎదుట ధర్నా చేయడం సరికాదని హెచ్చరించారు. పోలీస్ అధికారులకు, బాధిత కుటుంబ సభ్యులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పి. యం బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ధన దాహానికి ఇటువంటి ఘటనలు పునరావృతం కావడం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతుందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుల కోసమే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్వహిస్తున్నారని విమర్శించారు.

**ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మల్టిస్పెషాలిటీ హాస్పిటల్**
పి.యం. బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిపై గతంలో కూడా పలు ఆరోపణలు వచ్చినట్లు స్థానికులు గుర్తు చేస్తున్నారు. శస్త్రచికిత్స సమయంలో మత్తు మందు మోతాదు అధికమవడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన అప్పట్లో తీవ్ర చర్చకు దారితీసిందని పేర్కొంటున్నారు. ఆ ఘటనపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలు పూర్తిగా తొలగకముందే మరోసారి చికిత్సలో నిర్లక్ష్యం జరిగిందంటూ ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. ఒకటి తర్వాత ఒకటి వెలుగులోకి వస్తున్న వివాదాలు ఆసుపత్రి వైద్య సేవల నాణ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల ప్రాణాలకు



సంబంధించిన అంశం కావడంతో ఈ ఆరోపణలను సాధారణంగా తీసుకోకుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**నరేష్‌కు సరైన వైద్యం అందించాము : డాక్టర్ ప్రవీణ్**
ఈ ఆరోపణలపై స్పందించిన ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భానోత్ నరేష్‌కు పి.యం. బ్రదర్స్ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్యం అందించినట్లు తెలిపారు. చీరాలలో జరిగిన రైలు ప్రమాదంలో ఆయన శరీరం తీవ్రంగా దెబ్బతిందని అన్నారు. వైద్యపరంగా అవసరమైన చికిత్సలన్నీ అందించామని చెప్పారు. రక్తకణాలు గడ్డకట్టడం వంటి సంక్లిష్ట పరిస్థితుల వల్ల అనంతర సమస్యలు ఏర్పడి ఉండొచ్చని తెలిపారు. కాలు వద్ద గాయానికి సంబంధించిన చికిత్స ముందుగానే చీరాలలో జరిగిందని ఆ చికిత్సను తమ ఆసుపత్రిలో చేయలేదని పేర్కొన్నారు. రోగి పరిస్థితి అత్యవసరంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం ఉన్నత స్థాయి ఆసుపత్రికి తరలించామని చెప్పారు. ఇంకా తమ ఆసుపత్రికి రూ.2 లక్షలకు పైగా బిల్లు చెల్లించాల్సి ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని అన్నారు. ఈ ఘటనలో తమ వైద్యుల నిర్లక్ష్యం గానీ వైద్యపరమైన తప్పిదం గానీ ఏదీ లేదని డాక్టర్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, ఎరువుల వెంటనే ధరలను తగ్గించాలి

■ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు రామకృష్ణ డిమాండ్

సిరికొండ( ప్రజా జ్యోతి)మే 30

సిరికొండ మండల కేంద్రంలో దేశంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగశీ నిత్య దరిద్రంలో బతుకుతున్న ప్రజలల పై పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం హేయమైన పాలనకు నిదర్శనం అని రామకృష్ణ దుయ్య బట్టారు కేంద్ర ఎన్ డి ఏ బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్,ఎరువుల, నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని, అయన డిమాండ్ చేసారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ కమిటీ పిలుపు భాగంగా సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో. తెలంగాణ చౌరస్తాలో రాస్తారోకో నిరసన కార్యక్రమానికి ``ాఖ్రాఖమీా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రమేష్ అధ్యక్ష త వహించిన కార్యక్రమం లో పిట్ల రామకృష్ణ మాట్లాడుతూ. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల నుండి పేద ప్రజల మీద మధ్యతరగతి ప్రజల మీద పెట్రోలు, డీజీలు, గ్యాస్



నిత్యవసర సరుకులు ,వ్యవసాయ పంటలకు సంబంధించిన ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వంటి ధరలు పెంచి పేదలు మధ్యతరగతి వర్గాల మీద భారాలు మోపటం నరేంద్ర మోడీ దుర్మార్గమైన పరిపాలనకు నిదర్శనమని విమర్శించారు. విశ్వ గురువుగా చెప్పుకుంటూ ప్రజలను హింసించడం, మానసికంగా వేధించటం ప్రజల జీవితాలలో నరకయాతనగా మార్చటం ఏ మేరకు సమంజసమైనదని ఆయన ప్రశ్నించారు. నరేంద్ర మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత. ఆదాని అంబానీ ఆస్తులు పెంచడానికే పాటుపడుతున్నారని,



ప్రజలను గాలికి వదిలేసినారని ఆయన విమర్శించారు . ప్రజలు కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక విధానాల మీద ఉద్యమిస్తుంటే, మతోన్మాదాన్ని, అల్లర్లను రెచ్చగొట్టి ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకుంటే భవిష్యత్తులో ప్రజల చేత తిరస్కరించబడతారని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ అమలు చేస్తామని డాంబికలు పలికి నేడు ఆచరణలో ప్రజలకు పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. వ్యవసాయం లో పూర్తిగా విద్యుత్ పై అదారపడి నడుస్తున్న రైతుల నడ్డి విరిచే బీజేపీ కుట్రలకు కాంగ్రెస్ తల వొగ్గి విద్యుత్ ట్రాన్సపార్మర్స్ కు మీటర్లు బిగింపుకు పునుకోవడం షోచనియమన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు ప్రజల, రైతులకు యమపాషాలు వదులుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమానికి దీ=ూ నాయకులు పాల్గొని సంఘీభావం తెలుపగా, దీ=ూ జిల్లా నాయకుల తోట రాజన్న ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు, మల్కి లింబన్న, సాయి రెడ్డి, దామోదర్, ఈ రమేష్, ఎస్ కిషోర్,బి కిషోర్, అనీష్, ఆశిష్, గ్యామ గంగన్న, పి ఎల్లన్న, జె రాజు, పి నర్సాయ్య, బట్టు సాయిలు. దీ=ూ నాయకులు. భూషణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కిషన్, సిరికొండ సర్పంచ్ సాయి, సురేందర్, కే శ్రీనివాస్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ అనంతరం కుటుంబ
# సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలి

■ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన సన్మానం
■ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి ప్రతినిధి మే. (ప్రజా జ్యోతి)

పోలీసు శాఖకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ఏ. సాయిలు (ఏఎస్ఐ, నిజాంసాగర్ పోలీస్ స్టేషన్) ని కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహ రెడ్డి పాల్గొని, పదవీ విరమణ పొందిన అధికారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, దాదాపు 36 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో సేవలందించిన ఏ. సాయిలు సేవలను కొనియాడారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు శాఖకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, కుటుంబంతో కలిసి సంతోషంగా, ఆరోగ్యంగా జీవించేందుకు ఇది ఒక కొత్త అధ్యాయమని తెలిపారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, మానసిక ప్రశాంతత కోసం సానుకూల దృక్పథంతో జీవించాలని సూచించారు. అలాగే, పదవీ విరమణ అనంతరం అందవలసిన అన్ని ప్రయోజనాలు సకాలంలో అందేలా పోలీసు శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఏవైనా సమస్యలు ఎదురైతే శాఖ తరపున పూర్తి సహకారం అందజేస్తామని తెలిపారు. ఏ. సాయిలు 1990 సంవత్సరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పోలీసు కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరి, వివిధ హోదాల్లో సేవలందిస్తూ దాదాపు 36 సంవత్సరాలపాటు ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించి శనివారం పదవీ విరమణ పొందారు. చివరిగా, భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించి, మిగిలిన జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖశాంతులు, ఆనందాలతో గడపాలని అదనపు ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం అధికారులు, సిబ్బంది కరతాళధ్వనులతో అభినందనలు తెలియజేస్తూ వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సంతోష్ కుమార్, శ్రీ కృష్ణ, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, కుటుంబ సభ్యులు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

■ రైతు బంధు, వడ్ల బోనస్ గాలికి
■ రెండు రోజుల్లో ధాన్యం తరలించకపోతే రైతు ధర్నా నిర్వహిస్తాం
■ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి





నాగిరెడ్డిపేట్, మే30 (ప్రజాజ్యోతి):

ధాన్యం సేకరణలో కాం గ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లను రెండు రోజుల్లో పూర్తి చేయాలని లేని యెడల రైతులతో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని అన్నారు. శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు కోసి రెండు నెలలు అవుతున్నప్పటికీ, ధాన్యం తూకం వేయడం, రైస్ మిల్లులకు తరలించడంలో నిర్వాహకులు అలసత్వం ప్రదర్శించారని ధ్వజమెత్తారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రోజుల తరబడి ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నెలల తరబడి ధాన్యాన్ని తరలించకపోవడం ప్రభుత్వానికి సిగ్గు చేటని వాపోయారు. మాల్తుమ్మెద గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో కిలోమీటర్ల మేర ధాన్యం బస్తాలు కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రంలో సుమారు 6వేల బస్తాలు తూకం వేసి నెలలు గడుసున్న తరలించడం లేదని అన్నారు. రైతులు అకాల వర్షానికి ధాన్యం ఎక్కడ తడిసిపోతుందో అనే భయంతో తక్కువ ధరలకే దళారులకు అమ్ముకొనే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసం రైతులను వాడుకుందని, రైతు బంధు, వడ్లకు బోనస్ ఇచ్చిన దాఖలు లేవని ఎద్దేవా చేశారు. మాల్తుమ్మెద గ్రామంలో ఇప్పటివరకు 30లారీల ధాన్యాన్ని మాత్రమే తరలించారని, ఇంకా 70 లారీల ధాన్యం నిలువ ఉందని, అధికారుల మధ్య సమన్వయం కొరవడడంతోనే ధాన్యం కోనుగోలు పక్రియ సజావుగా సాగడంలేదని, రైస్ మిల్లర్లు, లారీ డ్రైవర్లు, కాంగ్రెస్ నాయకులు కలిసి రైతులను దోచుకుంటున్నారని ధ్వజంమెత్తారు. రోజుల తరబడి ధాన్యం అరబెట్టి, కాపల ఉంటున్న రైతులు అరిగోస పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ చుసిన ఇదే పరిస్థితి ఉందని, ముఖ్యమంత్రి ఏమో నాలుగు రోజుల క్రితం మీడియా సమావేశంలో 80శాతం పూర్తయింది ఇంకా 20శాతంమే ఉందని ఏవిధంగా తెలుపారో ముఖ్యమంత్రి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కోనుగోలు కేంద్రంలో రైతులు అరిగోస పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేసీఆర్ చేయూతతో రాష్ట్రంలో వరిసాగు పెరిగిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌కు వడ్ల కొనుగోలు చేతకావడం లేదని విమర్శించారు. కొనుగోళ్లలో జాప్యంపై అధికారులను ప్రశ్నిస్తే గన్నీ బ్యాగులు, హమాలీలు, నిల్వ చేసేందుకు గోదాంలు, లారీల సమస్యలను తెలుపుతున్నారు తప్పా ఎక్కడా రైతుల కోసం ఆలోచించడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కేవలం మీడియా సమావేశాలకు పరిమితం అయ్యారు కానీ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్య విన్నపాపాన పోలేదని పేర్కొన్నారు. రెండు రోజుల్లో కోనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కోనుగోలు చేసి తరలించాలని లేకపోతే ప్రభుత్వ అసమర్థను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉండి, రైతులతో కలిసి రైతుధర్నాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్, జనార్దన్ గౌడ్, సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, గోపాల్ పెట్ గ్రామా సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్, మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మురళి, నారాయణ, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు
# అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి మే 30. (ప్రజాజ్యోతి)

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా ప్రమాణాల మెరుగుదల కోసం చేపడుతున్న చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో కలిసి రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. రహదారుల వెంబడి ఉన్న ఆక్రమణలు ప్రమాదాలకు దారితీస్తున్న నేపథ్యంలో వాటి తొలగింపుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా హైవేల వెంట ఉన్న హోటళ్లు, భోజనశాలలకు అనధికారికంగా ఏర్పాటు చేసిన ప్రవేశ మార్గాలను తొలగించి, నిబంధనల ప్రకారం మాత్రమే రాకపోకలు ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై వన్యప్రాణుల సంచారం కారణంగా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు జంతువుల అండర్‌పాస్‌ల నిర్మాణ ప్రతిపాదనలను వేగవంతం చేయాలని సూచించారు. అటవీ ప్రాంతంలో ప్రతిపాదిత ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన అనుమతులు త్వరితగతిన పొందేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, అక్కడ భద్రతా సూచికలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వేగ నియంత్రణ కోసం రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడంతో పాటు, మల్లుపేట, గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాలు వంటి ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, షెవ్రాన్ మార్కింగ్‌లు మరియు ఇతర రహదారి భద్రతా సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాల నివారణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సమావేశంలో రవాణా, పోలీస్, రోడ్లు-భవనాలు, జాతీయ రహదారుల సంస్థ, అటవీ శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కమ్మర్‌పల్లి మండల విద్యా
# వనరుల కేంద్రానికి చేరిన పాఠ్య, నోట్ పుస్తకాలు



కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) మే - 30:

మండలశీలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కొరకు ప్రభుత్వం కేటాయించిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు భారీ సంఖ్యలో మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రానికి చేరుకున్నట్టు శనివారం మండల విద్యాధి కారి నేర ఆంధ్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు . ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం 13,310 పాఠ్య పుస్తకాలతో పాటు, వారి వ్రాతపూర్వక అవసరాల కోసం 18,800 నోట్ బుక్కులు కూడా వచ్చాయని తెలిపారు. ఈ పుస్తకాలను క్లస్టర్ వనరుల వ్యక్తులు (సీఆర్పీలు) బి. అంజయ్య, పి. అంజయ్య, రాజేష్, లలిత, మరియు రతన్ లు ప్రత్యేకంగా దగ్గరుండి మండల విద్యా వనరుల కేంద్రానికి తీసుకొని రావడం జరిగిందన్నారు. ఇక్కడకు చేరిన పుస్తకాలను త్వరలోనే ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించి, వారి ద్వారా విద్యార్థులకు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని మండల విద్యాధికారి నేర ఆంధ్రయ్య ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఆర్టీసీ డ్రైవర్ శ్రామికన్ పోస్టుల భర్తీ

■ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో ఐటిఐ సర్టిఫికెట్ ఉంటేనే అర్హులు



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, మే 30, ప్రజాజ్యోతి

హైదరాబాద్ మేడ్చల్ పోలీస్ క్యాంప్ కార్యాలయంలో సర్టిఫికేషన్ వెరిఫికేషన్ లో ఆర్టీసీ తెలంగాణ రాష్ట్రంలో డ్రైవర్ శ్రమకం పోస్టుల భర్తీకి నియామకాన్ని దరఖాస్తుల స్వీకరించింది వాటిలో 20 రోజుల నుండి కండ్లకోయ మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుంది. శ్రామికన్ పోస్టుల్లో ఐటిఐ, లేదా ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎలక్ట్రీషన్ సర్టిఫికెట్ రెండు సంవత్సరాలు కోర్సు చేసి ట్రైనింగ్ పొందిన వాళ్ళు ఉన్నారు ఈ వెరిఫికేషన్ లో ఈ సర్టిఫికెట్ పనికిరాదని పోలీస్ అధికారులు నిర్ధారించి నాట్ క్వాలిఫైడ్ అని పంపిస్తున్నారు. ఇది కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు ప్రవేశపెట్టింది దాదాపు ఐటిఐ తో సమానం ఈ సర్టిఫికెట్ కేంద్రంలో రైల్వేలో అప్రెంటిస్ కోసం కానీ ఉద్యోగం కోసం కానీ దరఖాస్తు చేసుకుంటే వారి స్వీకరిస్తున్నారు వీడు కూడా అదే విధంగా అప్లై చేసుకుంటే ఆర్టీసీలో కూడా స్వీకరించుకున్నారు సర్టిఫికేషన్ వెరిఫికేషన్ వచ్చేసరికి ఈ సర్టిఫికెట్ పనికి రాదని చెప్తున్నారు ఇది ఎంతవరకు న్యాయమని దరఖాస్తు చేసుకున్న వారు వాపోతున్నారు ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎలక్ట్రీషన్ సర్టిఫికెట్ తో పాలిటెక్టివ్ కళాశాలలో చదువుకుంటే రెండో సంవత్సరంలో డైరెక్టా జాయిన్ కావచ్చు అలాంటి సర్టిఫికెట్ను ఇది పనికిరాదని ఆర్టీసీ అధికారులు పోలీస్ ఎంక్వయిరీ అధికారులు చెప్పడం చాలా తప్పు లేదా సర్టిఫికెట్ల వెరిఫికేషన్

## అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా..డ్రైవర్‌కు స్వల్ప గాయాలు



రుద్రూర్, మే 30 (ప్రజా జ్యోతి):

రుద్రూర్ మండల కేంద్రంలో శనివారం సిమెంట్ బస్తాలతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని జేయస్సీ కాలనీ సమీపంలో మధ్యాహ్నం సమయంలో సిమెంట్ లోడుతో ప్రయాణిస్తున్న ట్రాక్టర్ ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ప్రథమ చికిత్స అనంతరం డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా కొంతసేపు ఆ ప్రాంతంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఈకేవైసి చేయించుకూనేలా
# కార్డుదారులకు అవగాహన కల్పించాలి



బిచ్కుంద (ప్రజాజ్యోతి )30మే

మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రంజిత్ కుమార్ రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో రేషన్ కార్డుదారుల ఈకేవైసీ ప్రక్రియపై ప్రధానంగా చర్చించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో సరుకులు పంపిణీ చేయడంలో ఇబ్బంది అవుతుందని డీలర్లకు స్పష్టం చేశారు. ఈకేవైసి చేయించుకోని కార్డుదారులకు అవగాహన కల్పించి, ప్రక్రియ పూర్తి చేయడంలో డీలర్లు చొరవ చూపాలని తహసిల్దార్ సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలని, ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, రేషన్ పంపిణీలోపారదర్శకత, సమయపాలన పాటించాలని, డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయి బాబా, సిబ్బంది సాయిలు, రేషన్ డీలర్లు షబ్బీర్ పటేల్, మాధవ్ రావ్ పటేల్, హనుమంత్ రెడ్డి, సంతోష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# 'రహదారి వీరుల' పథకంపై కలెక్టర్ సమీక్ష

■ ప్రమాద బాధితులను కాపాడితే రూ. 25,000 బహుమతి

కామారెడ్డి ప్రతినిధి మే 30. (ప్రజాజ్యోతి)

రహదారి ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడేందుకు ఉద్దేశించిన 'రహదారి వీరుల' (రహవిర్) పథకాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఈ పథకం అమలు తీరు పై ఉన్నతాధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రహదారి ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా ప్రజలు తక్షణమే స్పందించి బాధితులకు సాయం చేయాలని, ప్రతి ఒక్కరూ 'రహదారి వీరులు'గా మారాలని పిలుపునిచ్చారు. ప్రమాదంలో ఉన్నవారిని సకాలంలో కాపాడిన వారికి ప్రభుత్వం తరపున రూ. 25,000 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటుఈ పథకాన్ని పారదర్శకంగా పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో 'డిస్ట్రిక్ట్ అప్రిసియేషన్ కమిటీ' (డిస్టిక్ అప్ప్రెసిషన్ కమిటి) ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ ఛ్యక్షుడిగా వ్యవహరిస్తుండగా, సభ్యులుగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ), జిల్లా రవాణా అధికారి (డిడిఓ), జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) బాధ్యతలు నిర్వర్తిస్తారని ఆయన వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు, బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూసేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.



# ఎరువుల దుకాణాలపై అధికారుల ఆకస్మిక తనిఖీ

## రైతులకు బిల్లు తప్పనిసరి.. డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు





**వెల్దుర్తి- మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) మే 30 :** మాసాయిపేట మండల కేంద్రంలోని అగ్రోస్ ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి వి కవిత, చేగుంట ఎస్ఐ చైతన్య రెడ్డి, టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ పత్రాలు, బిల్లు బుక్స్, విత్తనాలు మరియు ఎరువుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. విక్రయాల నిర్వహణ, నిల్వల వివరాలు, రికార్డుల నిర్వహణపై అధికారుల బృందం ప్రత్యేకంగా దృష్టి సారించింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎరువులు, విత్తనాల విక్రయాల్లో ఎలాంటి అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు జరిగినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, బిల్లులపై రైతుల సంతకాలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి రోజు స్టాక్ బోర్డు, ధరల పట్టికలను నవీకరించి ప్రదర్శించాలని, పారదర్శకంగా వ్యాపారం నిర్వహించాలని డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. “రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యం... అక్రమాలకు తావులేకుండా ప్రత్యేక నిఘా” అని అధికారులు తెలిపారు

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- అడిషనల్ కలెక్టర్ నగేష్





**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 30:** వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి, లేబర్ హమాలీలను పెంచాలని అడిషనల్ కలెక్టర్ నాగేష్ అధికారులను ఆదేశించా రు.శనివారం చిలిపిచేడ్ మండలంలోని గౌతపూర్ గ్రామ శివారులో దక్కన్ ఆగ్రో రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోదాంను సందర్శించారు.ఈ సందర్భంగా అడిషనల్ నగేష్ కలెక్టర్ మాట్లాడు తూ తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని నర్సాపూర్ లో రెండు గోదాములకు పంపిస్తామని, మిగతావన్నీ ఆగ్రో దక్కన్ గోదాం లోనే ధాన్యం బస్తాలను ఖాళీ ఇచ్చేస్తామన్నారు. లేబర్ ను పెంచి తొందరగా లారీ లో ఉన్న ధాన్యాన్ని ట్రాక్టర్ లో ఉన్న ధాన్యాన్ని దించుకోవాలని ఇన్చార్జ్ తహసీల్దార్ కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ జహీర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, బిస్కెట్లు, టవల్స్ పంపిణీ

- సర్పంచ్ దుబాసి లక్ష్మి







**దౌల్తాబాద్,మే 30 (ప్రజా జ్యోతి)** ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, బిస్కెట్ ,టవల్స్, తో పాటు వాటర్ బాటిల్స్, టెంట్ ను అందజేసిన సర్పంచ్ దుబాసి లక్ష్మి. శనివారం మండల పరిధిలోని చెట్ల నర్సపల్లి గ్రామంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు సర్పంచ్ దుబాషి లక్ష్మీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్లు, టవల్స్ పంపిణీ చేశారు. అలాగే కూలీలు ఎండకు ఇబ్బంది పడకుండా పనిస్థలంలో టెంట్ ఏర్పాటు చేసి నీడ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుబాషి లక్ష్మీ మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ఉపాధి హామీ కూలీల పాత్ర ఎంతో కీలకమైందని, వారి సంక్షేమానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలని, తరచూ నీరు, మజ్జిగ వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. పనివేళల్లో విశ్రాంతి కోసం టెంట్ ఏర్పాటు చేయడం ద్వారా ఎండ ప్రభావం నుంచి కొంత ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దుబాషి భాస్కర్, బాల శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

### అమ్మ మాట అంగన్వాడి బాటతో

# చిన్నారుల భవిష్యత్‌కు బలమైన పునాది

- అంగన్వాడి కేంద్రంలో యూనిఫాంల పంపిణీ
- ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచన
- అంగన్వాడి సూపర్వైజర్ గిరిజ

**దౌల్తాబాద్,మే 30 (ప్రజా జ్యోతి)** అమ్మ మాట--అంగన్వాడి బాట చిన్నారుల భవిష్యత్తు బలమైన పునాది అని సూపర్వైజర్ గిరిజ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ సెక్టార్‌లో ఉన్న కోనాపూర్, గుడుంపల్లి తో పాటు వివిధ గ్రామాల అంగన్వాడి కేంద్రంలో శనివారం చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు అందె రుక్మిణి రాజిరెడ్డి, మద్దెల వనజ స్వామి,ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు యూనిఫాంలను అందజేశారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ గిరిజ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల సమగ్ర అభివృద్ధికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. బాల్యంలోనే విద్య, ఆరోగ్యం, పోషకాహారం, సామాజిక నైపుణ్యాల అభివృద్ధి కోసం అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాహారాన్ని అందించడంతో పాటు ప్రాథమిక విద్యను సైతం ప్రభుత్వం సమర్థవంతంగా అందిస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని అంగన్వాడి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు సంస్కరణలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. చిన్నారులకు యూనిఫాంలు, పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, విద్యా సామగ్రి వంటి సదుపాయాలను అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సౌకర్యాలు పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, అంగన్వాడీ టీచర్స్ ,తల్లిదండ్రులు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.









# తాండాల అభివృద్ధికి మళ్లి కేసీఆరే రావాలి

- సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి
- కేసీఆర్ కృషి మరువలేనిది - మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి











**మెదక్ నిజాంపేట్ (ప్రజాజ్యోతి ) మే 30 :** గిరిజన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా చేసిన ఆధనేత కేసిఆర్ ఆ తాండల అభివృద్ధి కోసం మళ్లీ రావాలని మాజీ డిప్యూటీ స్పీకర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. నిజాంపేట్ మండలంలోని బచ్చురాజ్‌పల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన సేవాలాల్ మహారాజ్, దుర్గా భవాని అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేడుకల్లో భాగంగా గిరిజన మహిళలు నిర్వహించిన సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి గిరిజన మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యాల్లో పాల్గొని సందడి చేశారు. నృత్య ప్రదర్శనకు గ్రామస్థులు, యువత హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.అనంతరం సేవాలాల్ మహారాజ్, దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతో షాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు ఆనందంగా ఉండాలని, వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. గిరిజనుల అభ్యున్నతికి సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. తాండాలను గ్రామపంచాయతీలుగా మార్చి స్వయం పాలనకు అవకాశం కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని తెలిపారు. రానున్న రోజుల్లో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పద్మా దేవేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు,సుధాకర్ రెడ్డి, నందిగామ,నిజాంపేట పిఎసిఎస్ చైర్మన్ బాపురెడ్డి, నిజాంపేట, రజక్ పల్లి నస్కల్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాగరాజు,వెంకటేష్,దుర్గయ్య, మాజీ ఎంపీపీ సంపత్, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు అబ్దుల్ అజీజ్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బజారు రంజిత్ గౌడ్, మాజీ సర్పంచ్ గోపరి నరసింహులు, మాజీ ఎంపిటిసి పున్న వెంకటస్వామి, బి ఆర్ ఎస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, లచ్చపేట రాములు, వెంకటేశం, నరేందర్ నాయక్, శివలింగం, నగేష్, మంగ్య నాయక్, లక్ష్మీ నరసింహులు కొమురయ్య బండారి తిరుమల్, రాజుగౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

# బాలికల గొంతుకకు వేదికగా మాక్ పార్లమెంట్

- మన హక్కులు - మన గొంతు” నినాదంతో మాక్ పార్లమెంట్ నిర్వహణ
- సభాపతులుగా, మంత్రులుగా మారిన విద్యార్థినులు
- హక్కులు, భద్రత, విద్య అంశాలపై విద్యార్థుల చర్చలు
- స్నేహ కార్యక్రమంలో బాలికల చురుకైన భాగస్వామ్యం
- ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపు
- స్నేహ కార్యక్రమంలో ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్
- ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన స్నేహ కార్యక్రమం (మాక్ పార్లమెంట్)
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



















**మెదక్ (ప్రజాజ్యోతి) మే 30:** జప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యంగా మాక్ పార్లమెంట్ నిర్వహణ ఉద్దేశ్యం అనిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.శనివారం, బాలల హక్కులు, బాలికల భద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, సామాజిక సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేం దుకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ - గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్నేహ సంఘాల సభ్యుల మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన బాలికలు సభాపతి, మంత్రులు, ప్రతిపక్ష సభ్యులు, ప్రజా ప్రతినిధుల పాత్రలను పోషిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా నిర్వహించారు. సభా నిర్వహణ, చర్చలు, ప్రశ్నోత్తరాల ద్వారా తమ ఆలోచనలను ధైర్యంగా వ్యక్తపరిచారు. మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూ లన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలికల భద్రత, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, పోషకాహా రం, తాగునీరు, పారి శుద్ధ్యం వంటి అంశాలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్యాభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించాలని, పాఠశాలల్లో పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సురక్షిత వాతావరణం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించా రు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని విద్యార్థులు కోరారు. ప్రతి బాలుడు విద్యను పొందే హక్కు కలిగి ఉన్నందున చిన్నారులను పనుల్లో నిమగ్నం చేయకుండా పాఠశాలల్లో చేర్పించేం దుకు సమాజం బాధ్యత వహించాలని అభిప్రాయ పడ్డారు.బాలికల భద్రతకు సంబంధించి పోక్సో చట్టం, సైబర్ నేరాల నివారణ, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, మహిళా హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వంటి అంశాలపై మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించా రు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ వేధింపులు లేదా మోసాలు ఎదురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్‌ను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ బాలికలు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవాలన్నారు. ప్రజాస్వా మ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.యుక్త వయసు బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందే ఈ స్నేహ సంఘాలు అని, ప్రతి గ్రామ పంచాయతీలో ఈ సంఘాలు ఏర్పాటు అయ్యాయన్నారు. బాలికల రక్షణ, సంరక్షణ కింద బాల్య వివాహాల నిర్మూలనకు 1098 చైల్డ్ లైన్ నంబర్ లో సంప్రదిం చాలని, ఇంట్లో ఏమైనా సమస్య తలెత్తితే సఖి సహాయ కేంద్రం 181, పోలీస్ 100 కు డయల్ చేయాలని, అలాగే రాష్ట్రంలో గుట్కా, పొగాకు, గంజాయి విక్రయాలు, సరఫరాపై నిషేధం ఉందని, అలాంటి అలవాట్లకు ఎవరైనా బానిస అయితే, విక్రయాలకు ఎవరైనా పాల్పడితే ఈగల్ బృందం 1908 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని కోరారు. పాఠశాలల్లో తరగతి గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి వాటి గురించి ఈ స్నేహ సంఘాలు చర్చించాలని, ఋతుక్రమ పరిశుభ్రతపై అవగాహన పెంపొందించు కోవాలన్నారు.పాఠశాలలు , కళాశాలల్లో బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పోక్సో (పోక్సో ) చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, బాలల రక్షణకు సంబంధించిన ఇతర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల న్నారు. ఏవైనా వేధింపులు, హింస (లేదా) భద్రతా సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే ఫిర్యాదు చేసే విధంగా ప్రోత్సహించా లన్నారు.విద్యార్థుల్లో మంచి నడవడి, నైతిక విలువలు, పరస్పర గౌరవ భావన పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బాలికలు విద్య, ఆరోగ్యం, భద్రతతో పాటు నాయక త్వ లక్షణాలను పెంపొందిం చుకోవాలని, తమ భవిష్యత్తును తామే నిర్మించుకునే స్థాయికి ఎదగాలని సూచించారు. జీవితంలో ఏ రంగాన్ని ఎంచుకున్నా కష్టపడి పనిచేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. సాధికారత అంటే కేవలం ఉద్యోగం (లేదా) ఆర్థిక స్వావలంబన మాత్రమే కాదని, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, ఆత్మగౌరవం, సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించడం కూడా సాధికారతలో భాగమేనని వివరించారు. బాలికలు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని, వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. పనిచేసే ప్రతి సందర్భంలో నైతిక విలువలు (ఏతిక్స్ ) పాటించాలని, జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నా నీతి, నిజాయితీ, మానవతా విలువలతో రాజీ పడకూడదని చెప్పారు. మంచి వ్యక్తిత్వమే జీవిత విజయానికి పునాదిగా నిలుస్తుందని స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా 14000 మంది నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా తీర్చిదిద్దా రని అన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడు తూ.. బాలికల భద్రతకు సంబంధించిన చట్టాలు, సైబర్ భద్రత, స్టాకింగ్ వంటి నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థుల్లో వక్తృత్వ నైపుణ్యాలు, నాయకత్వ సామర్థ్యాలు, సమస్యలను విశ్లేషించే దృక్పథం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందు తుందని తెలిపారు. బాలికల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చు కోవడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించా రు.విద్యార్థినులకు ఉన్నత విద్య, కెరీర్ అవకాశాలు, లక్ష్య సాధన కోసం అనుసరించాల్సిన మార్గాలపై ప్రత్యేక అవగాహన ఉండాలని తెలిపారు. తమ అభిరుచులు, ప్రతిభకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. బాలికల భద్రత దృష్ట్యా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటి వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. మహిళలు, బాలికల రక్షణ కోసం అమలులో ఉన్న పోక్సో (పోక్సో ) చట్టం, స్టాకింగ్ వంటి నేరాలపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచి తులతో పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, వేధింపులపై అవగాహన పెంపొందించు కోవాలని తెలిపారు. అనంతరం మాక్ పార్లమెంట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఉల్లాస్ కింద ట్రైనర్, లెర్నర్ లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జెడ్పి సీఓ ఎల్లయ్య, డిఆర్.డి.ఓ శ్రీనివాసరావు, డీఎస్పీ ప్రసన్నకుమార్ , బి డబ్ల్యు ఓ హేమా భార్గవి , అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై యూత్ కాంగ్రెస్ వినూత్న నిరసన

### ధరల పెంపు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్





**పరిగి, మే 30 (ప్రజాజ్యోతి) :** పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ పరిగి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్యకర్తలు గ్యాస్ సిలిండర్‌ను భుజాన మోసుకుంటూ, కారును తాడుతో లాగుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజలు, రైతులు, యువతపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. ఇంధన ధరల పెరుగుదల కారణంగా రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు కూడా అమాంతం పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల జీవన వ్యయాన్ని మరింత పెంచుతున్న ఇంధన, గ్యాస్ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను గుర్తించి ధరలను తగ్గించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి చేరిన సిద్ధాపూర్ డంప్ యార్డ్ వ్యవహారం

- సమస్య గురించి వివరించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్
- ఏకో టౌన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు వినతి
- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు సమస్య వివరించిన ఎమ్మెల్యే శంకర్





**కొత్తూర్ మే 30 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ఎకో టౌన్ ఏర్పాటు వ్యతి రేక అంశం వ్యవహారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్ళింది. అంతేకాకుండా రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు సైతం స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గం లోని సిద్ధాపూర్ ప్రాంతంలో డంప్ యార్డ్ ఏర్పాటు వ్యతిరేక అంశం విషయంలో స్థానిక ప్రజల మనోభావాలకు విరుద్ధంగా ఇక్కడ ఏర్పాటు చేయకూడదని వెంటనే ఈ భూముల్లో గతంలో ఇండస్ట్రియల్ పార్క్ కు కేటాయించిన విధంగా కొనసాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఇక్కడ ప్రజల అభిప్రాయాలను ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. తప్పకుండా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకొని నియోజకవర్గానికి తగు న్యాయం చేస్తారని వీర్లపల్లి శంకర్ తెలిపారు. అదేవిధంగా ఈ అంశంపై ఆదివారం టిపిసిస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, అదేవిధంగా రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ లకు ఎమ్మెల్యే శంకర్ లిఖితపూర్వక వినతి పత్రాలను సమర్పించారు. ఎట్టి పరిస్థితుల్లో డంపు యార్డ్ ఏర్పాటు చేయకూడదని వెంటనే దీనిపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వ ప్రకటన జారీ కావాలని వారిని కోరినట్లు తెలిపారు. ప్రజల మనోభావాలకు విరుద్ధంగా వెళ్లకుండా వారి అభిప్రాయాలను గౌరవించాల్సిన అవసరం ఉంటుందని కచ్చితంగా ఇది జరగాలని వారిపై ఒత్తిడి తెచ్చినట్టు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. దీనిపై రాష్ట్ర పార్టీ వ్యవహారాలు ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్యం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఏంశం తమ దృష్టికి కూడా వచ్చిందని తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. తప్పకుండా సానుకూలంగా ప్రభుత్వ స్పందిస్తుందని ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఎకో టౌన్ ఏర్పాటు జరగకుండా పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు.


## ముచ్చింతల్ చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో వైభవంగా శ్రీ సుదర్శన మహామంత్ర హోమం


### మహా హోమంలో పాల్గొన్న చిన్న జీయర్ స్వామి, అహోబిల స్వామి, దేవనాథ స్వామి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో లోని సమతామూర్తి కేంద్రంలో శ్రీ సుదర్శన మహామంత్ర హోమం శనివారం మొదటి రోజు అత్యంత ఘనంగా ప్రారంభమైంది. లోక కల్యాణార్థం మరియు విశ్వశాంతి కోసం తలపెట్టిన ఈ పవిత్ర క్రతువు భక్తిశ్రద్ధల మధ్య శాస్త్రోక్తంగా సాగుతోంది.

ఈ మహా హోమంలో శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామిజీ, శ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామిజీ, మరియు శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామిజీలు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. స్వామీజీల దివ్య పర్యవేక్షణలో ఈ యాగ కార్యక్రమాలు వైభవంగా మొదలయ్యాయి. సువిశాలమైన యాగశాలలో, ప్రత్యేకంగా అలంకరించిన హోమగుండం చుట్టూ స్వామీజీలు మరియు వేద పండితులు ఆసీనులై సుదర్శన మహామంత్ర పఠనంతో అగ్ని దేవుడికి ఆహుతులు సమర్పించారు. నిరంతర వేద మంత్రోచ్ఛారణలు, పవిత్ర హోమ ధూమాలతో సమతామూర్తి ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మొదటి రోజు కావడంతో ఈ పవిత్ర హోమ ఘట్టాన్ని కనులారా వీక్షించేందుకు భక్తులు ఆసక్తి కనబరిచారు. 11 రోజుల పాటు ఈ హోమం నిర్వహించనునారు.





## తెలంగాణ అవతరణ వేడుకలకు ఘన ఏర్పాట్లు చేయాలి - కలెక్టర్ దీపక్ తివారి




**వికారాబాద్ ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి) :** జిల్లాలో జూన్ 2న జరగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ దీపక్ తివారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటాచారి సమక్షంలో సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవతరణ దినోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం జరుగనున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అతిథులకు ఆహ్వాన పత్రాలు పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటిస్తూ సీటింగ్ ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని తెలిపారు. జిల్లా ప్రగతిపై ప్రత్యేక సందేశాన్ని సిద్ధం చేయాలని సీపీఓకు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖకు అప్పగించారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనంగా, వివిధ శాఖల అభివృద్ధిని ప్రతిబింబించే స్టాల్స్ ఏర్పాటు చేయాలని, తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. బందోబస్తు, అమరవీరుల స్థూపం, వేదిక అలంకరణ వంటి ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి అధికారి శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి వాసు చంద్ర, కలెక్టరేట్ ఏవో ఫర్హీన్ బేగం, డీఎస్పీ వీరేశ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారుల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ముందుకు

# బాల్య సంరక్షణ కోసం ప్రత్యేక ప్రణాళిక








- అమ్మ మాట అంగన్‌వాడి బాట కార్యక్రమానికి శ్రీకారం
- అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ
- పోషకాహారం విద్యా ప్రమాణాలను మెరుగు పరచాలి
- తాండూర్ సి డి పి ఓ కాంతారావు
- ఎసిడిపిఓ శ్రీలక్ష్మి

**తాండూరు మే 30 ప్రజాజ్యోతి :** చిన్నారుల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా అందరు పనిచేయాల్సిన అవసరం ఉందని తాండూరు సిడిపిఓ కాంతారావు, ఏ సిడిపిఓ శ్రీలక్ష్మి అంగన్వాడి టీచర్లకు సూచించారు. శనివారం నాడు తాండూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో "అమ్మ మాట అంగన్‌వాడి బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యాతో పాటు పూర్వ బాల్య సంరక్షణ ఎంతో అవసరం అన్నారు. విద్య ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసమే ప్రధాన ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. అంగన్‌వాడి కేంద్రాలలో చదువుతున్న చిన్నారులకు విద్యారంభ ధృవపత్రాలు (విద్యారంభ సర్టిఫికెట్స్), అలాగే ఏకరూప దుస్తులను అందజేశామని చెప్పారు. 2026-2027 విద్యా సంవత్సరంలో అంగన్‌వాడి కేంద్రాలలో ప్రవేశం పొందనున్న చిన్నారులకు సైతం ఏకరూప దుస్తులు అందజేయడం జరుగుతుందని చెప్పారు. పూర్వ బాల్య సంరక్షణ, పోషకాహారం, విద్య యొక్క ప్రాముఖ్యతను స్థానిక ప్రజలకు తెలియజేసేందుకు అంగన్‌వాడి టీచర్లు ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇట్టి ర్యాలీలో అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పొందుతున్న సేవల ప్రయోజనాలు, పిల్లల ఆరోగ్యం, పోషణ విద్యపై సందేశాలు వంటి నినాదాలు చేశారు. తదుపరి చిన్నారుల సంక్షేమం, విద్యాభివృద్ధి, అంగన్‌వాడి సేవల బలోపేతానికి కృషి చేయాలనే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లు, అంగన్‌వాడి టీచర్లు, తల్లిదండ్రులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఫైజాన్ హైస్కూల్‌కు ప్రత్యామ్నాయ రహదారి నిర్మాణానికి సర్వే





- సీఈవో ఆదేశాల మేరకు బోర్డు ఇంజనీర్ పరిశీలన

**బోయిన్ పల్లి, మే 30 (ప్రజాజ్యోతి) :** న్యూ బోయిన్ పల్లి పింఛన్ లైన్ ప్రధాన రహదారి నుంచి ఫైజాన్ హైస్కూల్ వరకు ప్రత్యామ్నాయ రహదారి నిర్మాణం విషయమై కంటోన్మెంట్ బోర్డు సీఈవో అరవింద్ కుమార్ దివేది ఆదేశాల మేరకు బోర్డు ఇంజనీర్ రాజేశ్వర్ శనివారం స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా బోయిన్పల్లి ముస్లిం బోర్డు పెద్దలతో కలిసి ప్రతిపాదిత రహదారి మార్గాన్ని సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ, గతంలో న్యూ బోయిన్పల్లి పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు మిలిటరీ క్వార్టర్స్ గుండా ఫైజాన్ హైస్కూల్‌కు వెళ్లేవారని తెలిపారు. కరోనా సమయంలో మిలిటరీ అధికారులు ఆ మార్గాన్ని మూసివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మల్కాజ్గిరి ఎంపీగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్న సమయంలో అప్పటి కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ అభిజిత్ చంద్ర, సీఈవో అజిత్ రెడ్డి, డీఈవో నాయర్‌లతో కలిసి ప్రత్యామ్నాయ రహదారి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించారని గుర్తు చేశారు. అనంతరం అధికారులు సుమారు రూ.35 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదన్నారు. విద్యార్థుల సమస్యను దృష్టిలో ఉంచుకుని బోయిన్పల్లి ముస్లిం బోర్డు ప్రతినిధులు స్వంత నిధులతోనే రహదారి నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ విషయాన్ని పరిశీలించిన సీఈవో ఆదేశాల మేరకు బోర్డు ఇంజనీర్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు.

## ఎకో టౌన్ ఏర్పాటుకు జీహెచ్ఎంసీకి భూమి కేటాయించవద్దు

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) చైర్ పర్సన్ టి.నిర్మల జగ్గారెడ్డికి వినతి
- సానుకూలంగా స్పందించిన చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి






**కొత్తూర్ మే 30 (ప్రజా జ్యోతి) :** షాద్‌నగర్ నియోజకవర్గం, కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ఎకో టౌన్ ఏర్పాటు కోసం జీహెచ్ఎంసీకి భూమి కేటాయించవద్దని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) చైర్ పర్సన్ టి.నిర్మల జగ్గారెడ్డికి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వినతి పత్రం అందజేశారు. శనివారం (టీజీఐఐసీ) చైర్ పర్సన్ టి.నిర్మల జగ్గారెడ్డిని ప్రత్యేకంగా కలుసుకున్న ఎమ్మెల్యే శంకర్ సిద్ధాపూర్ డంప్ యార్డ్ ఏర్పాటు సమస్యను ఆమెకు కూలంకుశంగా వివరించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం, సిద్ధాపూర్ గ్రామంలో గల సర్వే నంబర్లు 252, 278 మరియు 361 గల 330- 34 గుంటల ఎకరాల ప్రభుత్వ భూమిని, ఒక పారిశ్రామిక పార్కును స్థాపించడం కోసం టీజీఐఐసీ ఇప్పటికే సేకరించినట్లు వారి దృష్టికి ఎమ్మెల్యే తీసుకువచ్చారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 సమీక్షా సమావేశంలో, షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం, సిద్ధాపూర్ గ్రామంలో ఒక ఎకో టౌన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్లు ప్రకటించారనే వార్త మన నియోజకవర్గంలో ప్రచారంలో ఉందనీ ఈ ఎకో టౌన్ ఏర్పాటు కోసం సదరు భూమిని జీహెచ్ఎంసీకి కేటాయించేందుకు ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని కూడా తెలిసింది. పై పరిణామాల కారణంగా, వలయాకార ఆర్థిక వ్యవస్థ, రీసైక్లింగ్ మరియు విద్యుత్ ఉత్పాదన ప్రాజెక్టుల పేరిట ఈ ప్రాంతంలో ఘన వ్యర్థాల నిర్వహణ యూనిట్లు, ద్రవ వ్యర్థాల శుద్ధి ప్లాంట్లు, రీసైక్లింగ్ ప్లాంట్లు మరియు ఇతర సంబంధిత సౌకర్యాలను ఏర్పాటు చేస్తారేమోనని సిద్ధాపూర్ మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన, భయం వ్యక్తం చేస్తున్నారనీ, ఎకో టౌన్ ప్రాజెక్టుకు బదులుగా, మొదట ప్రతిపాదించిన ఇండస్ట్రియల్ పార్క్‌నే ప్రభుత్వం కొనసాగించాలని సిద్ధాపూర్ మరియు సమీప గ్రామ ప్రజలు గట్టిగా కోరుతున్నారనీ ఆమె దృష్టికి తీసుకువచ్చారు. పైన పేర్కొన్న ప్రజా ఆందోళనలు మరియు భావాలను దృష్టిలో ఉంచుకుని, షాద్‌నగర్ నియోజకవర్గం, కొత్తూరు మండలం, సిద్ధాపూర్ గ్రామంలో ఎకో టౌన్ ఏర్పాటు కోసం పైన పేర్కొన్న ప్రభుత్వ భూమిని జీహెచ్ఎంసీకి కేటాయించవద్దని, మరియు టీజీఐఐసీ మొదట ప్రతిపాదించిన విధంగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు ప్రయోజనం కోసం ఆ భూమిని కొనసాగించాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను అంటూ ఎమ్మెల్యే శంకర్ వినతిపత్రం సమర్పించారు. దీనిపై చైర్ పర్సన్ కూడా సానుకూలంగా స్పందించారనీ ఎమ్మెల్యే శంకర్ వివరించారు.

## ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలి

సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల, మే 30(ప్రజా జ్యోతి) :** ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 200 రోజుల పని కల్పించడంతో పాటు రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల సమస్యలను శనివారం వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు రాజు ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో తీసుకొచ్చిన ఆన్‌లైన్ విధానం, ఫోటో ఆధారిత హాజరు వ్యవస్థ వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. సర్వర్లు సరిగా పనిచేయకపోవడంతో పనులకు హాజరయ్యే కూలీల సంఖ్య తగ్గుతోందన్నారు. ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి గతంలో అమలులో ఉన్న విధానాన్నే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూలీల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు రాజు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అప్పగించిన మోమిన్పేట్ పోలీసులు



**మోమిన్ పేట్ మే 30 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామానికి చెందిన బాబేష్ కుమార్ తనయొక్క POCO మొబైల్ నిన్న అనగా శుక్రవారం రోజు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. కాగా మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ వారు CEIR ద్వారా కంప్లైంట్ రిజిస్టర్ చేసి, మొబైల్‌ను బ్లాక్ చేసినారు. నేడు పోగొట్టుకున్న ఫోన్ ను ట్రేస్ చేసి తిరిగి బాధితునికి అప్పగించారు. కాగా పోయిన ఫోన్ తిరిగి అప్పగించినందుకు గాను బాధితుడు పోలీస్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

## మహానాడు విజయంపై టీడీపీ నేతలకు గద్దె విజయ్ అభినందనలు





**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో మహానాడు-2026 వర్చువల్ విధానంలో విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, మాజీ అధికార ప్రతినిధి ఎన్. దుర్గ ప్రసాద్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలంపల్లి అశోక్ కుమార్, మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీపతి సతీష్లను గద్దె విజయ్ నేత మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్‌లో నిర్వహించిన ఎన్.టి. రామారావు జయంతి కార్యక్రమాలపై బక్కని నరసింహులు గద్దె విజయ్‌తో చర్చించి పలు విషయాలను చర్చించారు

## సిరిహిల్స్ కాలనీ అభివృద్ధికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హామీ



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్‌లోని సిరిహిల్స్ కాలనీలో డ్రైనేజీ పనులు, కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు 500 మీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం, స్ట్రీట్ లైట్ల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి, మహిళా నాయకురాలు మల్లీశ్వరి రెడ్డి, శ్రీధర్ గౌడ్, కొసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డితో పాటు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకన్న గౌరవ అధ్యక్షులు రాజిరెడ్డి జనరల్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి ఉపాధ్యక్షులు కర్ణాకర్ కోశాధికారి ప్రసాద్ జాయింట్ సెక్రెటరీ మురళి, స్థానిక ప్రజాప్రతినిధులు, నివాసితులు పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజానికి తన వంతుగా సేవ

- ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, మే 30 (ప్రజాజ్యోతి):** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు అభినందనీయం మని,సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తిలిపారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 186వ వారం అన్న ప్రసాదం హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ప్రజలకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చూసుకుంటున్నారని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను స్థానిక ప్రజలు అభినందించారు... ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.

- ధాన్యం కొనుగోళ్లపై మంత్రులకే స్పష్టత లేదు.
- ప్రతిపైసా కేంద్రమే ఇస్తున్నా కొనుగోళ్లలో మీకున్న ఇబ్బంది ఏంటి..?
- ప్రతి గింజను కొనుగోలు చేయాలి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వ్యాఖ్యలు..

కరీంనగర్ బ్యూరో, మే 30( ప్రజాజ్యోతి ) ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్ రామచందర్ రావు విమర్శించారు. కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల ప్రశిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పంట కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు తో పాటు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలకు పైసలన్నీ కేంద్రమే ఇస్తున్నప్పటికీ, వడ్లను సరిగా కొనుగోలు చేయలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. స్వయంగా తానే వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకే “రైతు గోస బీజేపీ భరోసా” పేరుతో యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. అయినా కూడా ఇంకా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడంతో అకాల వర్షానికి రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం వద్ద పంట సేకరణ విషయంలో నిర్దిష్ట గణాంకాలు





లేవని , మంత్రులే తల తోక లేని సమాధానాలు చెబుతున్నారని , వారి వద్ద ఉన్న లెక్కలన్నీ గందరగోళంగా ఉన్నాయన్నారు. పంట కొనుగోలు చేయకుండా రైతులను గోస పెట్టడం సరికాదన్నారు. అసలు ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రానివా? రాష్ట్రానివా? సమాధానం చెప్పాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుతిలీతాడు మొదలు రవాణా ఖర్చులన్నీ కేంద్రమే ఇస్తోందన్నారు. “వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే చేస్తుందని , మధ్యవర్తిత్వం చేసినందుకు కేంద్రం రాష్ట్రానికి కమీషన్ కూడా ఇస్తోందన్నారు. చేతకాని ప్రభుత్వం తో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని , కొనుగోళ్లలో విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలలో యుద్ధ ప్రాతిపదికన మిగిలి ఉన్న ధాన్యంను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ,. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కొనుగోలను వదిలేసి ఎరువుల గురించి ముందే మాట్లాడుతూ భవిష్యవాణి చెప్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. కొనుగోళ్లలో వైఫల్యం చెందిన రాష్ట్ర ప్రభుత్వం తిరిగి రేపు రాబోయే కాలానికి ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని బదనం చేయాలని ఆలోచనతో అనవసర వ్యాఖ్యలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితులు యూరియా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత లేకుండా అన్ని ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. రైతులకు యూరియాను సక్రమంగా సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలని చూస్తే ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బోడిగే శోభ, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఆర్వోగా జే స్వామి బాధ్యతల స్వీకరణ

### కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఆర్వో

కరీంనగర్ బ్యూరో, మే 30 (ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా కొత్త రెవెన్యూ అధికారి (డీఆర్వో)గా జే స్వామి శనివారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు అధికారులు, సిబ్బంది



శుభాకాంక్షలు తెలిపారు.మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న జే స్వామికి ప్రభుత్వం ఇటీవల పదోన్నతి కల్పించింది. ఈ మేరకు కరీంనగర్ జిల్లా డీఆర్వోగా నియమితులైన ఆయన శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. జిల్లా అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సమన్వయంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.నూతన డీఆర్వోను కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు కలిసి అభినందించారు. ఏవోతో పాటు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్‌కు చెందిన పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం – జిల్లా ఎస్పీకి ఘన సన్మానం

ముస్తాబాద్, మే 30 ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో జిల్లా పోలీసు అధికారి చేతుల మీదుగా నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను



ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చేవుల మల్లేశం యాదవ్, కొండ శ్రీనివాస్ గౌడ్‌లు జిల్లా పోలీసు అధికారి మరియు మండల పోలీసు అధికారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర్ రావు, డాక్టర్ శంకర్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, డాక్టర్ రాజారామ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.
ప్రజల భద్రత, నేరాల నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

## ముస్తాబాద్‌లో నార్కోటిక్ డాగ్‌తో ఆకస్మిక తనిఖీలు

ముస్తాబాద్, మే 30: ( ప్రజా జ్యోతి ): మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా ముస్తాబాద్ పట్టణంలోని పలు దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో నార్కోటిక్ డాగ్ సహాయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలు, విక్రయాలను అరికట్టే లక్ష్యంతో



ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.
తనిఖీల సందర్భంగా అనుమానాస్పద వస్తువులు, నిషేధిత మాదకద్రవ్యాల ఆనవాళ్ల కోసం ప్రత్యేకంగా పరిశీలించారు. వ్యాపారులు, ప్రజలకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ, వాటి వినియోగం లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతో మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు.
ఈ ఆకస్మిక తనిఖీలు ముస్తాబాద్ పట్టణంలో చర్చనీయాంశంగా మారగా, ప్రజలు పోలీసుల చర్యలను స్వాగతిస్తున్నారు.

## కన్సొలేషన్ అవార్డు అందుకున్న చొప్పదండి జడ్పీహెచ్ఎస్

చొప్పదండి, మే 30 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ (బాలికలు) జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన కన్సొలేషన్ అవార్డు సాధించింది. పొగాకు రహిత సమాజ నిర్మాణం, యువతలో ఆరోగ్య అవగాహన పెంపొందించడం, పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై చైతన్యం కల్పించడం లక్ష్యంగా పాఠశాల విద్యార్థినిలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలీలు, పోస్టర్ ప్రదర్శనలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, సమాజంలో పొగాకు వ్యతిరేక ప్రచార కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకుని ఈ పురస్కారానికి పాఠశాల ఎంపికైంది.ఈ కన్సొలేషన్ అవార్డును స్వీకరించేందుకు పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయుడు తిరుపతి న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అవార్డు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ అవార్డు పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపని తెలిపారు. విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన జీవన విధానాలపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాల భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తుందని పేర్కొన్నారు.




## మున్సిపల్ కార్పొరేషన్ లో సింగిల్ టెండర్లను వెంటనే రద్దు చేయాలి.

### సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్.

కరీంనగర్ కలెక్టరేట్, మే 30 (ప్రజాజ్యోతి ) కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో యుఐడిఎఫ్ నిధులతో చేపట్టిన టెండర్లకు సింగిల్ టెండర్లు మాత్రమే దాఖలు అయినందున వెంటనే వాటిని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.టెండర్ల ప్రక్రియ పై శనివారం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ నాయకులతో పంజాల శ్రీనివాస్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూము న్సిపల్ ఎన్నికలకు ముందు మంజూరైన 50 కోట్ల రూపాయల పనులకు టెండర్లు నిర్వహించిన వాటికి ఆమోదం లభించకుండా అడ్డుపడి కాంట్రాక్టర్లు తిరిగి అన్ని డివిజన్లకు ప్రాధాన్యమిస్తూ టెండర్లు నిర్వహిస్తే వాటిలో 87 టెండర్లలో 69 పనులకు సింగిల్ టెండర్ మాత్రమే దాఖలు కావడం చూస్తుంటే మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతి అక్రమాలు జరిగే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.
నగరంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసిందని, పెద్ద మొత్తంలో పనులకు కేవలం ఒక బిడ్ రావడం పలు అనుమానాలకు తావిస్తోందని,టెండర్ ప్రక్రియలో పోటి లేకపోవడం వల్ల ప్రభుత్వానికి నష్టం జరిగే అవకాశం ఉందని,ప్రజా ధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని ,పెద్ద,పెద్ద పనులకు పలువురు కాంట్రాక్టర్లు పోటీపడే అవకాశం ఉన్నా ఈసారి సింగల్ టెండర్ మాత్రమే ప్రక్రియ జరిగినా కాంట్రాక్టర్ల పెత్తనం కనబడు తుందని, ఐఏఎస్ అధికారి కమిషనర్ గా ఉన్నప్పటికీ అవినీతి రాజ్యమేలుతుందని, అధికారులకు మున్సిపల్ పై పట్టు లేకపోవడం




వేయడం వెనుక ఆంతర్యమేంటో అర్థంకావడం లేదని,నగర ప్రజలకు పలు అనుమానాలు కలుగుతున్నాయని,బిడ్ పక్రియ పారదర్శకత అంశాలపై అధికారులు సమగ్ర విచారణ జరిపించాలన్నారు.నగర పాలక సంస్థలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీనీ,ఆ పాలక వర్గాన్ని మచ్చిక చేసుకోవడంలో కాంట్రాక్టర్లు ముందుంటారని, బల్దియాలో ఎలాంటి టెండర్ల సిగ్గుచేటని.వెంటనే మున్సిపల్ లో దాఖలైన సింగిల్ టెండర్లను రద్దు చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని పంజాల శ్రీనివాస్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, టేకు మల్ల సమ్మయ్య,న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజు పాల్గొన్నారు.

## ముస్తాబద్‌లో 101 సీసీ కెమెరాల ప్రారంభం

### భద్రతకు మరింత భరోసా – నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కీలకం : జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

ముస్తాబాద్, మే 30 ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబద్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన 101 సీసీ కెమెరాలను శనివారం జిల్లా



ఎస్పీ మహేష్ బి. గితే ప్రారంభించారు. ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాలను అరికట్టడం, నిందితులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో పోలీసు శాఖ ముందంజలో ఉందన్నారు. సీసీ కెమెరాలు, డిజిటల్ నిఘా వ్యవస్థలు, ఆధునిక దర్యాప్తు పద్ధతుల ద్వారా నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతోందని చెప్పారు. ప్రజలు, వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దీనివల్ల గ్రామాలు, పట్టణాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, నేరస్థులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభమవుతుందని తెలిపారు.
ముస్తాబద్ మండలంతో పాటు పలు గ్రామాల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 101 సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల భాగస్వామ్యంతోనే సమాజంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నాగేంద్రచారి, నాగేశ్వరరావు, గణేష్, ప్రజాప్రతినిధులు, సీసీ కెమెరాల సంస్థ ప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

గంగాధర మే 30: (ప్రజా జ్యోతి): మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ దీకొండ బాబ లక్ష్మి – మధు శనివారం మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను మరియు అరటి పండ్లను పంపిణీ చేశారు. గత కొద్ది రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యం లో కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ఉండటానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు దీకొండ బాబ లక్ష్మి – మధు తెలిపారు. ఎండ వేడిమి నుంచి తట్టుకోవడానికి తగు జాగ్రత్త లు తీసుకోవాలని ఆమె కూలీలకు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

### ..పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రతినిధి మే 30 ప్రజా జ్యోతి; పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న మండల ఆస్పత్రి వద్ద ప్రధాన డ్రైనేజీ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోవడంతో మున్సిపల్ సిబ్బంది శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టి వాటిని తొలగించారు. ఈ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఇంటి నుంచి వెలువడే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు. ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా వేరు చేసి ప్రతి శుక్రవారం మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని కోరారు. ప్రజలు తమ ఇళ్ల ముందు ఉన్న మురికికాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పట్టణ పరిశుభ్రత కోసం మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే పెద్దపల్లిని “స్వచ్ఛ పెద్దపల్లి”గా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో కృషి చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ఈ సందర్భంగా చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## సుల్తానాబాద్ లో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, మే 30 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శనివారం సుల్తానాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంథని నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని



అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా తెలంగాణ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రముఖ ఐటీ సంస్థలు, పరిశ్రమలను ఆకర్షిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆయన సేవలు ప్రశంసనీయమన్నారు. శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత,పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్ చిలుక సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. దామోదర్ రావు, డిసిసి కార్యదర్శి మోబిన్, సాయిరి మహేందర్, పన్నాల రాములు, డి. శ్రీనివాసరావు, పల్లా సురేష్, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట మే 30(ప్రజజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శనివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాగందుల ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఐటీ, పరిశ్రమల రంగాల అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు




రాష్ట్ర పురోగతికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. మంత్రి మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్ , మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి , అంతగిరి బాలపోచయ్య నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు వినయ్ కుమార్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మచ్చ రాజేశం ,వీరేశం , ,సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు చల్ల నారాయణ ,మాజీ సర్పంచ్ లు యాదగిరి గౌడ్ , పోతారాజు పర్శరాములు ,మాజీ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జ్యోతి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు రమేష్ ,యువజన సంఘాల అధ్యక్షులు వార్డ్ సభ్యులు రేగుల కార్తీక్ , మైనార్టీఅధ్యక్షులు జమాల్ ,యువజనకాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రోజుసంతోష్ , మాజీ ఎంపీటీసీ కిషోర్ , తుమ్కుంట రాజేందర్ రెడ్డి , బద్దం హన్మంత రెడ్డి ,బాల్ రెడ్డి ,బంగారి ఆంజినేయులు , ఏలూక అనిల్ , బాబు ,బాలు టైగర్, ఒగ్గు మధు ,శివరాం , నిఖిల్ ,సింగారి శ్రీనివాస్ , సుధాకర్ రెడ్డి , శ్రీకాంత్ , రవి ,బడుగు లింగం , పర్శ ఐలయ్య ,శంకర్ , కుమార్ , సురేష్ ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప పరిపాలనాదక్షుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### సుల్తాన్ పూర్ లో 10 లక్షల రూపాయల సొంత నిధులతో శివాజీ విగ్రహావిష్కరణ

అమీన్ పూర్/ప్రజాజ్యోతి: నేటి యువతరానికి స్పూర్తి ప్రదాత అయిన చత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప పరిపాలనదక్షుడని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని సుల్తాన్





పూర్ గ్రామంలో 10 లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని వేలాది మంది ప్రజల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...శివాజీ మహారాజ్ గొప్ప పోరాటయోధుడు గానే కాకుండా గొప్ప పరిపాలనాదక్షుడుగా పేరు పొందారని అన్నారు. చరిత్రలో గొప్ప నాయకులుగా కీర్తించబడ్డ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. వారి చరిత్రను, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను నేటి తరానికి తెలియజేయడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో శివాజీ విగ్రహాల ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. యువత పెడదారి పట్టకుండా దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ సర్పంచులు పట్నం రాజు, భాస్కర్ గౌడ్, పాండు, సీనియర్ నాయకులు మల్లేష్, శ్రీకాంత్, శివాజీ మహారాజ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గణేష్, గ్రామ పుర ప్రముఖులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...

**రైతు బంధు,వడ్ల బోనస్ గాలికి**

**రెండు రోజుల్లో ధాన్యం తరలించకపోతే రైతుధర్నానిర్వహిస్తాం**

**మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

నాగిరెడ్డిపేట్, మే30(ప్రజాజ్యోతి): ధాన్యం సేకరణలో కాం గ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు.ధాన్యం కొనుగోళ్లను రెండు రోజుల్లో పూర్తి చేయాలని లేని యెడల రైతులతో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని అన్నారు.శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు.రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు కోసి రెండు నెలలు అవుతున్నప్పటికీ,ధాన్యం తూకం వేయడం, రైస్ మిల్లులకు తరలించడంలో నిర్వాహకులు అలసత్వం ప్రదర్శించారని ధ్వజమెత్తారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రోజుల తరబడి ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నెలల తరబడి ధాన్యాన్ని తరలించకపోవడం ప్రభుత్వానికి సిగ్గు చేటని వాపోయారు.మాల్తుమ్మెద గ్రామంలోని కోనుగోలు కేంద్రంలో కిలోమీటర్ల మేర ధాన్యం బస్తాలు కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రంలో తరలించారని,ఇంకా 70 లారీల ధాన్యం నిలువ ఉందని,అధికారుల మధ్య సమన్వయం కొరవడడంతోనే ధాన్యం కోనుగోలు పక్రియ సజావుగా సాగడంలేదని,రైస్ మిల్లర్లు,లారీ డ్రైవర్లు,కాంగ్రెస్



సుమారు 6వేల బస్తాలు తూకం వేసి నెలలు గడుసున్న తరలించడం లేదని అన్నారు. రైతులు అకాల వర్షానికి ధాన్యం ఎక్కడ తడిసిపోతుందో అనే భయంతో తక్కువ ధరలకే దళారులకు అమ్ముకొనే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసం రైతులను వాడుకుందని,రైతు బంధు,వడ్లకు బోనస్ ఇచ్చిన దాఖలు లేవని ఎద్దేవా చేశారు.మాల్తుమ్మెద గ్రామంలో ఇప్పటివరకు 30లారీల ధాన్యాన్ని మాత్రమే నాయకులు కలిసి రైతులను దోచుకుంటున్నారని ధ్వజంమెత్తారు.రోజుల తరబడి ధాన్యం అరబెట్టి,కాపల ఉంటున్న రైతులు అరిగోస పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని ఆరోపించారు.రాష్ట్రంలో ఎక్కడ చుసిన ఇదే పరిస్థితి ఉందని,ముఖ్యమంత్రి ఏమో నాలుగు రోజుల క్రితం మీడియా సమావేశంలో 80శాతం పూర్తయింది ఇంకా 20శాతంమే ఉందని ఏవిధంగా తెలుపారో ముఖ్యమంత్రి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.కోనుగోలు కేంద్రంలో రైతులు అరిగోస పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.కేసీఆర్ చేయూతతో రాష్ట్రంలో వరిసాగు పెరిగిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌కు వడ్ల కొనుగోలు చేతకావడం లేదని విమర్శించారు.కొనుగోళ్లలో జాప్యంపై అధికారులను ప్రశ్నిస్తే గన్నీ బ్యాగులు, హమాలీలు,నిల్వ చేసేందుకు గోదాంలు,లారీల సమస్యలను తెలుపుతున్నారు తప్పా ఎక్కడా రైతుల కోసం ఆలోచించడం లేదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కేవలం మీడియా సమావేశాలకు పరిమితం అయ్యారు కానీ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్య విన్నపాపాన పోలేదని పేర్కొన్నారు.రెండు రోజుల్లో కోనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కోనుగోలు చేసి తరలించాలని లేకపోతే ప్రభుత్వ అసమర్థను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉండి,రైతులతో కలిసి రైతుధర్నాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్,జనార్దన్ గౌడ్,సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,గోపాల్ పెట్ గ్రామా సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మురళి,నారాయణ,ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### భానూరులో ఘనంగా ప్రారంభమైన పి పి ఆర్ వాలీబాల్ టోర్నమెంట్

పటాన్ చెరు/ప్రజాజ్యోతి: నేటి తరం యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. పటాన్





చెరు మండలం భానురు గ్రామంలో ఏర్పాటు చేసిన పి పి ఆర్ వాలీబాల్ టోర్నమెంట్ ను శనివారం ఉదయం ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి లాంచనగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి కూడా దోహదపడతాయని తెలిపారు. నేటి ఆధునిక జీవనశైలిలో యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్ లు సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడా స్ఫూర్తి యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా క్రీడ మైదానాలు ఏర్పాటు చేయడంతో పాటు వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. క్రీడా సదుపాయాలను సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని కోరారు.

ప్రతి విద్యార్థి తన రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, క్రీడాకారులు, క్రీడా పోటీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం ముందుకు రావాలి

### – జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ పిలుపు

వికారాబాద్ ప్రతినిధి, మే 30(ప్రజా జ్యోతి): బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్నేహ కౌమార బాలికలతో బాలల మాక్ పార్లమెంట్, బాలల హక్కుల





సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ సమాజంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అసెంబ్లీ, పార్లమెంటరీ విధానాలపై అవగాహన కలిగి ఉండటం అవసరమని అన్నారు. నూతన ఏఐ సాంకేతికతపై అవగాహన పెంపొందించుకుని దాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని మహాత్మా గాంధీ భావజాలాన్ని ఆయన ప్రస్తావించారు. జిల్లాలో ఇప్పటివరకు 4500 మంది స్నేహ సంఘ సభ్యులుగా నమోదు అయ్యారని, గ్రామ పంచాయతీ స్థాయిలో ఈ సంఘాలను బలోపేతం చేయాలని కలెక్టర్ తెలిపారు. మాక్ పార్లమెంట్‌లో విద్య, ఆరోగ్యం, హోంశాఖలపై విద్యార్థులు చర్చించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అక్షరాస్యులకు, వారికి చదువు నేర్పిన వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీనివాస్, అదనపు డీఆర్డీఏ నర్సింలు, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, వయోజన విద్య జిల్లా ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ బాబు, డీపీఎం నర్సింలు, కొమరయ్య, శేఖర్, నర్సింలు, జిల్లా మహిళా సమైఖ్య అధ్యక్షురాలు జానకీ, కార్యదర్శి శ్వేత, కోశాధికారి భాగ్యలక్ష్మి లతో పాటు స్నేహ సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్ రెడ్డి కానుక

మొదటిపేజీ తరువాయి..

స్పష్టం చేశారు. శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30–40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. మరి కొద్ది నెలల్లో ఇక్కడ ఫినిక్స్ సంస్థ 30వేల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని పూర్తి చేసి ఇస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు , డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ – గోల్కొండ కార్యాలయాలు వస్తాయని వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నమాజ్‌చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏటా రెండు సార్లు నమాజు కార్యక్రమం నిర్వహించుకునేలా అధికారులను ఆదేశించామని ప్రకటించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ అనీల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ వద్ద ఎప్పటికీ అణ్వాయుధాలు ఉండకూడదు

మొదటిపేజీ తరువాయి..

"అమెరికా ప్రయోజనాలకు అనుకూలంగా ఉండే, అధ్యక్షుడు ట్రంప్ నిర్దేశించిన రెడ్ లైన్స్‌ను సంతృప్తిపరిచే ఒప్పందానికే ఆయన అంగీకరిస్తారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధం కలిగి ఉండకూడదు" అని పేర్కొన్నారు. ఇదే సమయంలో ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఇరాన్‌కు పలు షరతులు విధించారు. ఇరాన్ అణ్వాయుధాలు లేదా అణుబాంబు తయారీ దిశగా ఎప్పటికీ వెళ్లబోదని స్పష్టంగా అంగీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తక్షణమే అన్ని రకాల సుంకాలు లేకుండా రెండు దిశల్లోనూ నౌకా రాకపోకలకు తెరవాలని సూచించారు. జలసంధిలో ఎక్కడైనా సముద్ర గనులు (వాటర్ మైన్స్) మిగిలి ఉంటే వాటిని వెంటనే నిర్వీర్యం చేయాలని ట్రంప్ అన్నారు. ఇప్పటికే అమెరికా నౌకాదళం అనేక మైన్లను పేల్చి తొలగించిందని, మిగిలిన వాటిని ఇరాన్ తొలగించాలని పేర్కొన్నారు.

### మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో

# పోటీచేయను

మొదటిపేజీ తరువాయి..

తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని సిఎం రేవంత్ సవాల్ విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్దికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోదీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆర్ఎస్ తన రాజకీయ లబ్ది కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఎపిలో కూడా జగన్ స్మార్ట్ మీటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్లి ధాన్యం కొనుగోలుకు ఒత్తిడి తేవలన్నారు. లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆక్షేపించారు. కేంద్రంలోని భాజపా సర్కారు వడ్లు సరిగ్గా కొనుగోలు చేయడం లేదు. రాష్ట్రంలో 32 శాతం ధాన్యం మాత్రమే కొంటోంది. ధ్యాన్యం కొనకపోతే భాజపా నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం. అంతర్రాష్ట్ర జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెబుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నాం. ఆయన ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ మీద ఒట్టేసి.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలన్నారు. గతంలోనూ హరీశ్‌రావు.. వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. కానీ చెప్పను.



ఇటీవల పార్టీ మీటింగ్ వదిలేసి ఆయన దిల్లీకి ఎందుకు వెళ్లారు? భాజపా, బీఆర్ఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానమే లేదు. సీబీఎస్ఈలో జవాబపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినామి సంస్థ. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీదేనని ఆరోపించిన సీఎం అదే ఇప్పుడు పేరు మార్చుకుందన్నారు. 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబినేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం. భవిష్యత్తులోనూ విజయం సాధిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి రావొచ్చు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేనితనం. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే నేను. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవడం లేదని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్

మొదటిపేజీ తరువాయి..

పరమేశ్వర ఆయన పేరును సీఎల్పీ సమావేశంలో ప్రతిపాదించారని, ఏకగ్రీవంగా దీనికి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని వివరించారు. ముఖ్యమంత్రి మార్పు కాంగ్రెస్ పార్టీకి సమస్య అవుతుందని అంతా భావించారనీ, అయితే తమదంతా ఒక కుటుంబమని, అంతా ఏకగ్రీవంగా ఈ ఎన్నికను ఆమోదించడం పార్టీకి గర్వకారణమని అన్నారు. 2028లోనూ నాయకులందరికీ సపోర్ట్‌తో కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలతో సిద్ధరామయ్య ఈనెల 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇదిలావుంటే అంతకుముందు కర్ణాటకలో నాయకత్వ మార్పు పక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది. మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967